NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం 3 -6 -2025




# సొంత గూటికి చేరిన ఇండిపెండెంట్ అభ్యర్థి పొట్టి వెంకట సుబ్బారావు



మార్కాపురం జూన్2 నీలగిరి వార్త ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున

గతంలో బీజేపీలో కిసాన్ మోర్చాలో కీలక పాత్ర పోషించిన పొట్టి వెంకట సుబ్బారావు ఇండిపెండెంట్ గా పోటీ చేసి ఓడిపోయారు. ఏదో చేద్దాం అనుకుంటే ఏదో అయ్యేసరికి తిరిగి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి ఆధ్వర్యంలో బీజేపీ సొంతగూటికి చేరారు. సోమావారం స్థానిక వివేకానంద విద్యాపీఠం నందు కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశంలోపొట్టి వెంకట సుబ్బారావు బీజేపీ లో చేరారు. అనివార్య కారణాల వల్ల ఇండిపెండెంట్ గా విరమించుకొని బీజేపీ లో చేరానని పొట్టి సుబ్బారావు తెలిపారు. ఇక ఏ పార్టీలో చేరేది లేదని జీవితాంతం బీజేపీ తోనే నా ప్రయాణం అని తేల్చి చెప్పారు. నా వంతు బాధ్యతలను నిర్వర్తిస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ,, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ శాసనాల సరోజిని, కన్వీనర్ కృష్ణారావు, జిల్లా సెక్రటరీ చిన్నయ్య, టౌన్ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన సిబ్బందికి పతకాలను అందజేసిన మంత్రి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో విధుల్లో రాణించిన పోలీస్ సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్కృష్ట సేవా, అతి ఉత్కృష్ట సేవా పతకాలను రాష్ట్ర ఆటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అందజేసారు. ఉత్కృష్ట సేవా పతకం అందుకున్న వారిలో కానిస్టేబుళ్ళు మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, కుమార స్వామి, రాజు,యాదగిరి, శ్రీనివాస్, హెూంగార్డులు అక్బర్ పాషా, వీరరాఘవ రావు, అశోక్ ఉన్నారు. అతి ఉత్కృష్ట సేవా పతకాన్ని అందుకున్న వారిలో ఏ.ఎస్.ఐ రాజయ్య, హెడ్ కానిస్టేబు ళ్ళు విజయ సేనా రెడ్డి, మహిపాల్ రెడ్డి,రాజు,ఉస్మాన్, మనోహర్, జాన్‌విల్సన్ (ఇతను చనిపోతే అతని కుటుంబ సభ్యులు స్వీకరించారు) బానోత్ యాకుబ్ వున్నారు. ఈ సందర్భం పతకాలను అందుకున్న సిబ్బందిని మంత్రివర్యులు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా హజరయి కమిషనరేట్ కార్యాలయ అవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కమిషనర్ చేతుల మీదుగా చిన్నారులతో పాటు పోలీస్ సిబ్బందికి మిఠాయిలను అందజేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపిలు సురేష్‌కుమార్,రవి, ప్రభాకర్ రావుతో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ మరియు పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల నీలగిరి వార్త.

సోమవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అమర ధామం వద్ద నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దశాబ్దాల నిరీక్షణ ఫలితం ఎన్నో ప్రాణ త్యాగాలకు సమాధానం మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొట్లాడు తెచ్చుకున్న మన తెలంగాణలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లోని ప్రధాన అంశాలపై బడుగు బలహీన వర్గాల, దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారి యొక్క ఆర్థిక అభివృద్ధితోపాటుగా అదేవిధంగా తెలంగాణ యొక్క రెవెన్యూ పెంచుతూ అభివృద్ధి,సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇది మీ ప్రజా ప్రభుత్వం, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారుగత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలకుల నిర్వాహకం వల్ల గాని అవినీతి వల్ల ఆంధ్ర నాయకత్వాని కంటే ఎక్కువగా కెసిఆర్ కుటుంబం దోచుకుతిన్నారని అన్నారు. 16వేల కోట్ల మిగులు బడ్జెట్తో ఏర్పడిన రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ స్ఫూర్తిని కాపాడే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు.

# అమర వీరుల స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధి రోల్ మోడల్‌గా తెలంగాణ రాష్ట్రం

- ధాన్యం దిగుబడిలో తెలంగాణా అగ్రగామి
- నీటిపారుదల రంగానికి పెద్దపీట
- 30 వేల ఎకరాలలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
-మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణా రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో పయనింప చేసేందుకు బృహత్తర ప్రణాళికలు రూపొందించుకున్నామని ఆయన వెల్లడించారు. తెలంగాణా రైజింగ్-2047 పేరుతో విజన్ డాక్యుమెంట్ రూపొందిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్ర 12వ ఆవిర్భావ వేడుకలను ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో సోమవారం ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్గం రూపొందించిన తెలంగాణా రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ విశిష్టతను ఆయన వివరించారు.
సంక్షేమం, సామజిక న్యాయం,గ్రీన్ ఎనర్జీ,ఇన్నోవేషన్, ఇండస్ట్రీ, టూరిజంల అభివృద్ధికీ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. తెలంగాణా రాష్ట్రాన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టడమే విజన్ డాక్యుమెంట్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 18 నెలలుగా 25 లక్షల 35 వేల 964 మందికి 20,617 కోట్ల రుణమాఫీ అమలు పరచామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట సాగు అయిన వానా కాలం,యాసంగి పంటల దిగుబడి యావత్ భారతదేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టిందన్నారు. పండిన పంటను ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడమే కాకుండా, కొనుగోలు చేసిన దాన్యానికి 24 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు ఆయన వివరించారు. అంతటితో ఆగకుండా వ్యవసాయ చరిత్రలోనే ముందెన్నడూ లేని రీతిలో సన్నాల ప్రోత్సాహనికీ గాను ఒక్కో క్వింటా ఒక్కింటికీ 500 రూపాయలు బోనస్ చెల్లించామన్నారు. రైతుపక్షపాతిగా ప్రభుత్వం తీసుకున్న విధాన పర నిర్ణయాలు వ్యవసాయ రంగంలో అరుదైన రికార్డులు నమోదు చేసుకోవడం రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలకు తార్కాణంగా నిలిచిందని అన్నారు.
అదే సమయంలో నీటిపారుదల రంగాన్ని ఆధునికరించేందుకు వినూత్న సంస్కరణలకు అంకురార్పణ చుట్టమన్నారు.
నాగార్జున సాగర్ ఎడమ కాలువ నుండి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్, జానాపహాడ్ బ్రాంచ్ కెనాల్‌తో పాటు పలు ఎత్తిపోతల పథకాల ద్వారా రైతాంగానికి సమృద్ధిగా నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. దానికి తోడు నాగార్జున సాగర్ ఎడమ కాలువ తో పాటు మూసి,శ్రీరాంసాగర్ స్టేజ్ 2 ద్వారా సమృద్ధిగా నీరు అందిస్తున్నామన్నారు. అంతే కాకుండా ఇప్పటికే ఉన్న ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించడంతో పాటు అవసరమైన ప్రతి చోట నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ఎత్తిపోతల పథకాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామ న్నారు. ప్రధానంగా భూరికార్డులను ఆధునికరించి ప్రజల్లో ఏర్పడ్డ గందరగోళ పరిస్థితిలను నివారించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,500 రూపాయలకె గ్యాస్ సిలిండర్ పంపిణీ, గృహజ్యోతి పథకం కింద ఉచితంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఇందిరా మహిళా శక్తి కేంద్రాలు, క్యాంటీన్లు, స్వయం సహాయక సంఘాలకు శ్రీనిధి పథకం ద్వారా రుణాలు అందించి వారి వారి ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కండ్లలో వెలుగులు నింపేందుకే అర్హులైన ప్రతి నిరుపేదకు 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం దేశ చరిత్రలోనే సువర్ణాధ్యాయంగా ఆయన అభివర్ణించారు.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతుందని,అర్హులైన వారందరికీ ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు ఆయన తెలిపారు. అదే సమయంలో ప్రజా ఆరోగ్యాన్నీ దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యశ్రీ ద్వారా సంవత్సరానికి పది లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వీటన్నింటికీ తోడు అతి ముఖ్యమైన యువతకు ఉపాధి, విద్యావకాశాలు మెరుగు పరిచి వారికి ఉపాధి అవకాశాలు కలిపించేందుకు గాను రాజీవ్ యువ వికాసం ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. అదే సమయంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు షి-టీమ్స్,లీగల్ అవేర్ నెస్ ప్రోగ్రాములతో పిల్లలకు,మహిళలకు రక్షణ ఏర్పాట్లు చేశామన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ మహా నగరాన్ని గ్లోబల్ హబ్ గా తీర్చి దిద్దేందుకు గాను గ్లోబల్ సమ్మిట్, మిస్ వరల్డ్, బయో ఆసియా వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. నగర అభివృద్ధిలో బాగామైన మెట్రో రైలు విస్తరణతో పాటు 30 వేల ఎకరాలలో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి రూట్ మ్యాప్ రూపొందించామన్నారు. జిల్లా స్థాయిలో అమలు జరుగుతున్న పథకాలపై ఆయన స్పందిస్తూ అధికారులు పారదర్శకంగా పనిచేయాలని ఉద్బోధించారు.



ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒక్క సూర్యపేట జిల్లాలోనే 3 లక్షల 26 వేల 057 మంది రైతులకు ఉచితంగా 6,258 మెట్రిక్ టన్నుల నాణ్యమైన సన్న బియ్యాన్ని పంపిణీ చేశామన్నారు. ఈ జూన్ నుండి జూన్,జూలై,ఆగస్టు మాసాలకు సంబంధించిన రేషన్ ను ఒకేసారి అందించాలన్న కోణంలో 18,766 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీని ప్రారంభించామన్నారు. అర్హులైన వారందరికీ కొత్తగా తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపద్యంలో సూర్యాపేట జిల్లా నుండి ప్రభుత్వానికి అందిన 22,913 ధరఖాస్తు లకు గాను ఇప్పటి వరకు 9,529 ధరఖాస్తు లకు ఆమోదం లభించిందన్నారు. అదే విదంగా ఇప్పటికే ఉన్న తెల్ల రేషన్ కార్డులలో కొత్తగా 45,701 మంది కుటుంబ సభ్యులను నమోదు చేశామన్నారు... తెలంగాణా రాష్ట్రాన్ని యావత్ భారతదేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం అలుపెరగని పోరాటాలతో సాధించిన విజయమన్నారు. తెలంగాణా విద్యార్థి అమరుల స్వప్నం ను నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ అన్నారు. స్వేచ్ఛ,సమానత్వం,సంక్షేమం, అభివృద్ధితో విరాజిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనమన్నారు. తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ గారికి తెలంగాణా ప్రజలు ఎల్లకాలం కృతజ్ఞతలు చెప్పాల్సిన



అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నూతన పథకాలు ప్రవేశ పెడుతూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్న ప్రభుత్వం ఈ తెలంగాణ ప్రజా ప్రభుత్వం కవులు కళాకారులు ఉద్యమకారులను గౌరవించుకుంటూ తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు చేస్తున్న ఘనత మన ప్రజా ప్రభుత్వాన్నిదని మంత్రి సురేఖ తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి కొండా సురేఖ ..

# కలెక్టరేట్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎగురవేశారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. త్రివర్ణ పతాకం ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ స్వరాష్ట్రం సాధించేందుకు పోరాడిన అమరవీరుల త్యాగాలను రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో స్మరించుకుంటున్నామని పేర్కొన్నారు. తెలంగాణ దేశంలోనే యంగెస్ట్ రాష్ట్రం అని, అన్ని రంగాల్లో రాష్ట్రం ముందుకెళుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు రాష్ట్రం అభివృద్ధికి సంక్షేమానికి మరింత కృషి చేసి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్కౌట్స్, గైడ్స్‌కు బహుమతులను అందజేశారు. జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర 11 సంవత్సరాల ఏకాదశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగముగా వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ ఘనముగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఛాంబర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఆత్మగౌరవం కోసం జరిపిన తొలి, మలి దశ ఉద్యమాలలో ఉద్యమ ఊపిరిలూదిన నాయకులు ప్రో,,జయశంకర్ సారు, ఛాంబర్ పూర్వ కార్యదర్శి కీ.శే. భూపతి కృష్ణమూర్తి ఫోటోలకు పుష్పాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఛాంబర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో, ఛాంబర్ అధ్యక్షులు శ్రీ బొమ్మినేని రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినమును ఉత్సవముగా జరుపుకొనుటకు సంతోషముగా ఉన్నదని, ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఛాంబర్ వ్యాపారస్తులు, గుమస్తా, దడువాయి, ఎడ్లబండ్ల కార్మికులు, వివిధ హమాలీ కార్మిక సభ్యులందరూ పాల్గొని తమ బాధ్యతగా ఉద్యమాన్ని నడిపించారని, తెలంగాణ ఆత్మగౌరవ పోరాటము మన కాకతీయుల గడ్డ నుండి ప్రారంభమైె నదని, ఇట్టి ఉమ్మడి వరంగల్



జిల్లాను రాష్ట్రంలో రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తామని ఎన్నో వాగ్దానాలు చేసిన నాయకులు, తర్వాతి కాలంలో మరచి పోయి, వరంగల్ నగరములో కనీస మౌలిక సదుపాయాల కల్పనలో, పారిశ్రామిక అభివృద్ధి ఉపాధి కల్పన, రవాణా రంగాలలో ఎలాంటి ఆశించిన అభివృద్ధికి పాటుపడడం లేదని ఇకనైనా ఈ విషయమును గుర్తించి ఉమ్మడి వరంగల్ జిల్లా



సర్వతో ముఖాభివృద్ధికి ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సమావేశంలో వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మాజీ అధ్యక్షులు కటకం పెంటయ్య ,ఉపాధ్యక్షులు మొగిలి చంద్ర మౌళి , గౌరవ ప్రధాన కార్యదర్శి మడూరి వేద ప్రకాష్ , సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్ , కోశాధికారి శ్రీ అల్లె సంపత్ ఛాంబర్ అన్ని సెక్షన్ల అధ్యక్ష కార్యదర్శులు ఇతర వ్యాపార వర్గాల ప్రతినిధులు పాల్గొనినారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సర్కిల్ సెంటర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీతోనే సిద్ధించిందని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు అనంతరం స్వీట్లు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి సొసైటీ బ్యాంక్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు డైరెక్టర్ ముప్పు మహేందర్ ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ గోడిశాల యాదగిరి డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సమన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ గొర్రె ఆదం బచ్చు బాపు రావ్ అంబాల రమేష్ బత్తిని శ్రీనివాస్ మేకల బాబు కుర్ర ప్రకాష్ వీరమాళ్ల రంజిత్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవ సంబరాలు



నీలగిరి వార్త నారాయణఖేడ్ జూన్ 2:

నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేశ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేసి సంబరాలు జర్పుకున్నారు అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ సార్ మరియు శ్రీకాంతాచారి విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్,బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేష్ సేట్, మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, కురుమ సంఘం తాలుక ఉపాధ్యక్షులు ప్రభాకర్ కురుమ, మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్,మాజీ కౌన్సిలర్లు అభిషేక్ షెత్కార్, విట్టల్, కో ఆప్షన్ సభ్యులు అంబదాస్, మాజీ సర్పంచ్లు సంగప్ప, దత్తు,నాయకులు కొమ్ము శేఖర్, శివకుమార్, రాములు, చింటూ నరేష్, కిషోర్ గౌడ్,లక్ష్మణ్ నాయక్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరణ



భీమదేవరపల్లి, జూన్ 2 (నీలగిరి వార్త):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఈరోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భీమదేవరపల్లి స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ రాజేష్ గ ఎండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఎండావిష్కరణ చేసిన తదుపరి తెలంగాణ రాష్ట్రం సాధించడం తెలంగాణ ప్రజల గొప్పతనం గురించి తహసిల్దార్ వివరించారు . భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య గ్రామ శాఖ అధ్య క్షులు తాళ్లపల్లి సదానందం, మాచర్ల సదానందం, మాచర్ల కుమారస్వామి, పచునూరి కరు ణాకర్, డబ్బా శంకర్, సాగంటి వెంకటేశ్వర్లు పచ్చునూరి ప్రేమలతో, మర్పాటి శ్రీనివాస్ రెడ్డి.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం సీఆర్కే సూర్యాపేట జిల్లా...

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోదాడ లో చదివి 1974-75 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ ఆత్మీయ కలయిక వేడుకను సోమవారం ఘనంగా జరుపుకున్నారు . ఈకార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు విద్యా సాగర్, ఇక్బాల్ అహ్మద్ , శేషయ్య , ఆశీర్వాదం వెంకట రెడ్డి, ప్రస్తుత హెడ్ మాస్టర్ ఎండి సలీమ్ షరీఫ్ హాజరై వారి సందేశాలు ఇచ్చి గత స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆత్మీయ ఆలింగనాల మధ్య కార్యక్రమం కోలాహలం గా జరిగింది . ఆతరువాత స్కూల్ లో జ్ఞాపకంగా మొక్కలు నాటారు. అల్తాఫ్ హుస్సేన్ , యాదా రమేష్ , కోట తిరుపతయ్య , విజయశ్రీ , ఇస్మాయిల్, పైడిమర్రి రమేష్ , పీతాంబర్ రావు , ఈ ఆత్మీయ కలయిక సమన్వయము చేశారు . ఈ బాచ్ తరపున స్కూల్ కు ఏదైనా మంచి సహాయం చేయాలని పూర్వ విద్యార్థులు సంకల్పించారు .

## రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

### యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాహు శనిగరపు

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాహు శనిగరపు రాష్ట్ర ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారుతుందని అభివృద్ధి సంక్షేమం రెండు జోడెద్దుల బండి వలె పరిగెడుతుందని కొనియాడారు తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా నీళ్లు నిధులు నియామకాలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని నిరుద్యోగులకు పెద్ద పీట వేస్తూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ 65 వేలకి పైగా ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువత ఆకాంక్షలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేరుస్తుందని మన ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ విద్యా వైద్యం పారిశ్రామిక రంగం సంక్షేమం అభివృద్ధి అన్ని రంగాల్లో తెలంగాణ అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తూ తల్లి సోనియా గాంధీ ఇచ్చిన ప్రత్యేక రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది అని ఆనాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధనకోసం అలుపెరగని పోరాటం చేసిన



తెలంగాణ తెచ్చిన ఉద్యమ నాయకులు పొన్నం ప్రభాకర్ అని సాహు అన్నారు మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన అలుపెరగని వీరుడు పోరాట యోధుడు పేదల పక్షపాతి నిష్కల్మషమైన నాయకుడు సహచర ఎంపీలు పెప్పర్ స్ప్రే తో దాడి చేసి ఊపిరి ఆడకుండా చేసిన కూడా ప్రాణాలకు తెగించి పార్లమెంటు సెంట్రల్ హాల్లో తెలంగాణ బిల్లు పాస్ చేయించిన ఒకే ఒక్క నాయకుడు పొన్నం ప్రభాకర్ పోరాటం అజరామం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకుంటే అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హెలికాప్టర్‌ను గాల్లోనే పేల్చేస్తానని శపథం చేసి తెలంగాణ ఉద్యమకారులకు కొండంత ఊపిరి అందిచిన దమ్మున్న నాయకుడు పొన్నం ప్రభాకర్ అని సాహు శనిగరపు తెలియజేశాడు.

ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గొడిశాల వినయ్ గౌడ్ ఎల్కతుర్తి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యువరాజ్ ఎన్ ఎస్ యు ఐ ఐమండల నాయకులు ప్రదీప్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు నితిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిని ఎవ్వరు ఆపినా ఆగదు: శాసనసభ్యులు బిఎల్ఆర్





నీలగిరి వార్త/ జూన్ 2/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మిర్యాలగూడలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి... కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద మూల మాలను వేసి నివాళులు అర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు . అనంతరం పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి కళా భారతి వరకు జాతీయ జెండాలు బతుకమ్మలు,బోనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు... ఈ ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ , ప్రారంభించారు.

అనంతరం కళాభారతి వద్ద అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ సమస్యలపై వారి కార్యాచరణపై ఎమ్మెల్యే పవర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. అదే సమ యంలో గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తా వించారు. దశాబ్ద కాలంగా మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి పేరుతో గత పాలకులు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు.

తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలుఅస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు.నియోజకవర్గాన్ని గాడిన పెట్టి..అభివృద్ధి వైపు నడిపిస్తున్నామన్నారు. ఈ క్రమంలో అభివృద్ధిని ఓర్వలేక... గతంలో జరిగిన అవినీతి వెలుగులోకి వస్తుండటంతో కొందరు జీర్ణించుకోలేక.. సోషల్ మీడియా కు ఎక్కి పనికిరాని రాద్ధాంతం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

పార్టీలకు అతీతంగా మిర్యాలగూడ అభివృద్ధి కి అందరూ భాగస్వాములు కావాలని కోరారు....తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గత కొద్ది సంవత్సరాలుగా బిఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినూత్న కార్యక్రమం ఈశ్వర బంధం కార్యక్రమం నేటి నుండి ప్రారంభిస్తునట్టు ప్రకటించారు.. . పత్యేక రాష్ట్ర సాధనలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు... సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు అలరించారు...

అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మల్టీ పర్పస్ సిబ్బందికి ప్రతీ సంవత్సరం తన సొంత డబ్బుతో బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ మరియు లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయిస్తానని వారికి చెక్కును అందజేశారు. అదేవిధంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో చెత్త సేకరణ కోసం నూతనంగా మంజూరైన 12 టాటా ఏసీ వాహనాలను,ఆరు ట్రాక్టర్లను మున్సిపల్ అధికారులతోకలిసిఎమ్మెల్యేబత్తులలక్ష్మారెడ్డి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మహిళా శిశుభివృద్ధి శాఖ సంస్థ మిర్యాలగూడ ప్రాజెక్టు సిడిపిఓ మమత, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్స్, నియోజకవర్గ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు , ఉద్యోగ సంఘాలు, ప్రైవేట్ సంస్థలు వ్యాపారస్థులు స్వచ్ఛంధ సంస్థల వారు, పలు విభాగాల అధికారులు, ఉద్యోగులు, కాంగ్రెస్‌పార్టీనాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం సీఆర్కే సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కోదాడ అనంతగిరి మండలాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కోదాడ ఆర్డిఓ ఆఫీసులో ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి అనంతరం పట్టణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కోదాడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, ఎమ్మార్వో కార్యాలయంలో వాజిద్ అలీ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్ర రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతగిరి మండల ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో హిమ బిందు, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో రామచంద్రరావు, వ్యవసాయ అధికారి కార్యాలయంలో



ఏవో అందే సతీష్ , పోలీస్ స్టేషన్లో ఎస్సై నవీన్ కుమార్ , మండల వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా పార్టీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ర్యాలీలు నిర్వహించారు..

## పిట్టల విజయ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు

### బీసీ సంక్షేమ సంఘం, స్వచ్ఛంద సంస్థల నాయకులు.

### నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.

నర్సంపేట నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలో పాత్రికేయ మిత్రులు నమస్తే తెలంగాణ దినపత్రిక నర్సంపేట నియోజకవర్గ ఆర్ సి పిట్టల కుమార్ ముదిరాజ్ మాతృమూర్తి పిట్టల విజయ ముదిరాజ్ దశదిన కర్మ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొని విజయ ముదిరాజ్ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో



స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గిరగాని సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, ఏ ఎస్ ఆర్ సేవా ఫౌండేషన్ ఎర్రబోయిన రాజశేఖర్, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ నాయకులు నూనె రంజిత్ ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## విశ్రాంత పోలీస్ అధికారులు వ్యక్తిగత ఆరోగ్యం శ్రద్ధ దృష్టి పెట్టాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పదవీవిరమణ అనంతరం పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. పదవీ విరమణ పొందిన వారిలో డిసిపి జనార్ధన్, ఎస్ఐలు ఆలీ మహమ్మద్, అఫ్జల్‌పాషా, రాజీరెడ్డి, పురుషోత్తం,మహేందర్ రావు, క్రిస్టా చారి,యాకూబ్ అలీ, ఏఎస్ఐ భీంరాజు, హెడ్ కానిస్టేబుల్ రమేష్,గుప్తా, కానిస్టేబుల్ కొండయ్య వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం



పోలీసులకు అదర్శంగా నిలుస్తుందని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని, మీ అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి,సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు,ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.ఖ

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నీలగిరి వార్త నారాయణఖేడ్ జూన్ 2:

నారాయణఖేడ్ పట్టణంతో పాటు మండలంలోని ప్రభుత్వ కార్యాలయలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొని జాతీయ జెండాను అహిష్కరించారు సోమవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మున్సిపల్ పట్టణంలో ఎమ్మెల్యే స్వగృహం ఎదుట, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను అహిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రనీ అప్పుల కుప్పగా మార్చిన చరిత్ర గత బిఆర్ఎస్ ప్రభుత్వనికి దక్కుతుందన్నారు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు మంచి పాలనను అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్,మాజీ వైస్ ఛైర్మన్ దారం శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కే భోజిరెడ్డి తాహిర్ అలీ, రామక్రిష్ణ, ముదిరాజ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం

నీలగిరి వార్త నారాయణఖేడ్ జూన్ 2:

నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం, మహహారతి నిర్వహించగా మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు చంద్రమౌళీశ్వరుడికి పుష్పార్చన, గీతా పారాయణం లలితా సహస్ర నామావళి కార్యక్రమాలు కొనసాగించారు. కాగా ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో, భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు.కిషన్ జాదవ్ శకుంతల బాయి దంపతుల ,కూబా తండా తాజా మాజీ సర్పంచ్, కూతురు హరిప్రియ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.

## 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భీమదేవరపల్లి జూన్ 2 (నీలగిరి వార్త):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో సోమవారం రోజున 1999బి2000సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు, 25 సంవత్సరముల తర్వాత, 56 మంది విద్యార్థులు , పదిమంది విద్య బోధించిన గురువులతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం(సిల్వర్ జూబ్లీ) 25 సంవత్సరాల వేడుకలు వారు చదువుకున్న కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. 23 మంది మహిళలు, 33 మంది పురుషులు తమ చిన్ననాటి గుర్తులను స్మరించుకుంటూ గురువులతో వారికున్నటువంటి తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ చాలా ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందుకుగాను కొత్తపల్లి గ్రామ ప్రజలు కూడా అట్టి కార్యక్రమం లో పాల్గొని చాలా హర్షం వ్యక్తం చేశారు.

## చిలుకూరులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం సీఆర్కే సూర్యాపేట జిల్లా...

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం చిలుకూరు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. చిలుకూరు మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆస్పటల్, గ్రామపంచాయతీ శాఖ, గ్రంథాలయం ,పాలకేంద్రం, పోలీస్ స్టేషన్ వ్యవసాయ కార్యాలయం ఉపాధి హామీ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం మువ్వెనల జండాలను ఎగరవేసి ఘనంగా నిర్వహించుకున్నారు..

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకున్న బిఆర్ఎస్ నాయకులు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

లింగంపేట్ మండల కేంద్రంలో తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని బిఆర్ స్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసిన నాయకులు .

## నూతన బుక్స్ జనరల్ స్టోర్ ఫోటో స్టూడియో జిరాక్స్ సెంటర్ ప్రారంభం



**మద్దిరాల నీలగిరి వార్త జూన్ 3**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో నూతన బుక్స్ జనరల్ స్టోర్ ఫోటో స్టూడియో జిరాక్స్ సెంటర్ ప్రారంభించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో సోమవారం మల్లారపు కాశయ్య నూతన జనరల్ స్టోర్ ఫోటో స్టూడియో జిరాక్స్ సెంటర్ ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త అనిత కృష్ణమూర్తి హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దిరాల గ్రామ ప్రజలకు ఫోటో స్టూడియో ఇంతవరకు లేనందున ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారు ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మన మద్దిరాల గ్రామంలోని ఇండియన్ పెట్రోల్ బంకు దగ్గర ప్రారంభించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఇట్టి ఫోటో స్టూడియో ను జిరాక్స్ సెంటర్ ను జనరల్ స్టోర్ ను సద్వినియోగం చేసుకొ వలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మద్దిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలమాస ఉపేందర్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సుల్తాన్ నరేష్ మాలరపు కృష్ణ చిత్తలూరి యాదగిరి చామకూరి నరేష్ మాలరపు వెంకన్న మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిరాజులను ఏ గ్రూప్‌లోకి మార్చాలి పుష్పలత బృందం పాదయాత్ర విజయవంతం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర బహుజన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ప్రణాళిక మరియు సూచనమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాల బీసీ సంఘాల ఐకమత్యం కొరకు సమీకరించే కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్. ముఖ్యంగా ముదిరాజ్‌లు అందరిని సంఘాలన్నిటిని ఏకం చేసే కార్యక్రమంలో భాగంగా శ్రీమతి పుష్ప లత బృందం పాద యాత్ర యాదగిరిగుట్ట నుండి అసెంబ్లీ గన్ పార్క్ వరకు చేసి నందున ముగింపు సమావేశంలో స్వాగత సమావేశం ఏర్పాటు చేసిన ముదిరాజ్ పెద్దలతో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్. పుష్పలత ముదిరాజ్ మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా వాసి తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శివ ముదిరాజ్ చేసిన పాద యాత్ర బస్సు యాత్రను అనుకరిస్తూ పుష్పలత యాదగిరిగుట్ట నుండి అసెంబ్లీ గన్ పార్క్ వరకు పాదయాత్ర చేయడం జరిగింది. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మరియు యువ నాయకుడు ప్రధాన కార్యదర్శి శివ ముదిరాజ్ స్వాగతం పలుకుతూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. శివ ముదిరాజ్ అధ్యక్షతన ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంనకు ముఖ్య అతిథిగా హాజరై ఆర్కే సాయన్న ముదిరాజ్ పుష్పలత కి ఘనంగా స్వాగతం పల్కడం జరిగింది స్వాగతం స్వీకరించి అనుభవాన్ని అందరికీ వీశదీకరించి తెలియజేసి సంతోషం పంచుకోవాల్సిందిగా కోరడం జరిగింది. మొదటగా యూనివర్సిటీ కేంద్రీయ విశ్వవిద్యాలయం శివ ముదిరాజ్ ముదిరాజులు ఏకం కావాలని ఐకమత్యంతో సమస్యల పరిష్కారం కొరకు బీసీల అందరిని ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీ వాళ్ళని కలుపుకొని పోదామని తెలియజేస్తూ అధికారమే ముఖ్యమని ముదిరాజులకు పిలుపునిస్తూ ఆర్కే సాయన్న ముదిరాజ్ మరియు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బహుజన ఉద్యమం చేద్దామని తెలిపారు. పుష్పలత గారిని ప్రసంగించాల్సిందిగా కోరారు. పుష్పలత ముదిరాజ్



మాట్లాడుతూ యాదగిరిగుట్ట నరసింహస్వామి లక్ష్మీమాత దర్శనం చేసుకుని పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో పాదయాత్ర మొదలుపెట్టి నాలుగు రోజులపాటు అసెంబ్లీ వద్ద ఉన్న గన పార్కు వరకు పాదయాత్ర చేసి ముగించుకోవడం జరిగింది. స్వాగతం పలికిన పెద్దలు ముదిరాజ్ బంధువులందరికీ నిండు నమస్కారాలు తెలియజే యడం జరిగింది. ముదిరాజ్ గ్రూప్ డి నుండి గ్రూప్ ఏ చేయాలని రిజర్వేషన్ కల్పించాలని సామాజిక న్యాయం తో పాటు ఆర్థిక మరియు అన్ని విధాల న్యాయం జరగాలని ముదిరాజులను రాజశేఖర్ రెడ్డి డి గ్రూప్ నుండి ఏ గ్రూప్ కు మార్చి జీవో ఇవ్వడం జరిగింది దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా జీవో జారీ చేసి ఇంప్లిమెంట్ చేయవలసిందిగా కోరుతున్నానని ఇక ముందు కూడా ప్రతి పోరాటంలో ఆర్కే సాయన్న ముదిరాజ్ శివ తో పాల్గొంటానని పేర్కొనడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు తమ సందేశంలో ముదిరాజ్ సంఘాలు మరియు ముదిరాజులందరూ బహుజనులతో పాటు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అందరూ ఏకమై పోరాటం చేసి ఉద్యమం ద్వారా అధికారం సాధించే సమయం ఆసన్నమైందని బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయిన జేఏసీ చైర్మన్ బేరీ రామచంద్ర యాదవ్ ఆదేశానుసారం ముదిరాజులను ఏకం చేయటానికి కంకణం కట్టుకున్న పెద్దలు ముందుకు రావాలని ఆర్కే సాయన్న చెప్పడం జరిగింది ముదిరాజ్ బంధువులకు సంఘాలకు ప్రతి ఒక్కరికి ఆహ్వానిస్తూ బీసీ ఐక్యవేదికలో బీసీ ఫెడరేషన్ లో భాగంగా మిళితమై పోరాటం చేయాలని అధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు 70 సంవత్సరాల లో మనకు ఆర్థిక న్యాయం జరగలేదు పేదలు నిరుపేదలైతే ధనవంతులకు కుబేరులవుతున్నారు. ఇదేమి ప్రజాస్వామ్యం ఇది ధనస్వామ్యం విద్యా వైద్యంఉద్యోగం ఉపాధి లాంటివి సామాజికంగా పేదలకు దూరంగా ఉన్నందున అన్నింట అన్యాయం జరుగుతుందని జయశంకర్ పిలుపుమేరకు మరో తెలంగాణ సామాజిక ఉద్యమం చేయాల్సిన అవసరం వస్తుందని అందుకుగాను ముదిరాజులు ముదిరాజ్ సంఘాలు బహుజనులు సంఘాలు బీసీ కులాలు బిసి సంఘాలు అన్ని ఏకమై పోరాటం చేద్దామని న్యాయంగా మనకు దక్కాల్సిన అన్నిటిని అధికారం ద్వారా సాధించుకుందాం అని రాబోవు స్థానిక ఎన్నికల్లో బీసీలు ఎన్నికల్లో పాల్గొని పోటీ చేయాలని గెలవాలని పిలుపునిచ్చారు 84 శాతం ఉన్న బహుజనులు బీసీలు 54 శాతం ఉన్న ఫలితం లేకుండా ఉన్న ఐకమత్యమే మన బలం మన ధైర్యమే మనకు ఆయుధం అందుకని బీసీ సంఘాలు బీసీ కులాలతో పాటు బహుజనములందరు ఏకమై అధికారం సాధిద్దామని పిలుపునిచ్చారు ఈ స్వాగతసమావేశంలో పుష్పలత మహిళా అధ్యక్షురాలు తో పాటు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్కే సాయన్న ముదిరాజ్ యువ నాయకుడు యువజన అధ్యక్షుడు శివ ముదిరాజ్ యువజన నాయకులు అభిమానులు సత్యం ముదిరాజ్ చిరంజీవి ముదిరాజ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మల్లికార్జున్ ముదిరాజ్ మహిళా సంఘాలు ముదిరాజ్ సంఘాల నాయకులు అనేకమంది పాల్గొని ఈ సమావేశాన్ని ఏప్రదం చేస్తూ పుష్పలత గారి ద్వారా మనం పొందిన ఈ జరిగింది.

## సుశ్రుత గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే నేటి మన తెలంగాణ: మండల అధ్యక్షుడు ద్రోణాచారి



**నీలగిరి వార్త/ జూన్ 2/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్**

మిర్యాలగూడలో స్థానిక గ్రామీణ వైద్యుల కార్యాలయంలో మండల అధ్యక్షులు ద్రోణాచారి జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే మనకు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు.అలాగే డివిజన్ అధ్యక్షుడు హుస్సేన్ మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారని అమరవీరుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని అన్నారు.మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుతుబుద్దీన్ మాట్లాడుతూ ఆర్ఎంపి పిఎంపీలని ప్రభుత్వం శిక్షణ ఇచ్చి గుర్తించాలని కోరారు. జిల్లా ఈసీ నెంబర్ కర్ణాకర్ రెడ్డి, చింతపల్లి రాములు, ప్రవీణ్, వేణు, వెంకన్న, అంజి తదితరులు పాల్గొన్నారు.

## సుశ్రుత గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం




**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండల గ్రామీణ వైద్యుల కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. దేవరకొండ మండల సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సైతం తెలంగాణ ఆకాంక్షను ఆర్ఎంపి, పి ఎం పి వైద్యులు బలంగా కోరుకున్నారని తెలిపారు. ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. నీళ్లు నిధులు నియామకాలతో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. సకల జనుల సమ్మెతో తెలంగాణ వ్యాప్తంగా జై తెలంగాణ నినాదంతో మారు మోగిందని పేర్కొన్నారు. ఇలాంటి తెలంగాణ కోసం అనేక సంవత్సరాలుగా ఎదురు చూశామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఆర్ఎంపి పిఎంపీలని ప్రభుత్వం శిక్షణ ఇచ్చి గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి, పి ఎం పి వైద్యులు ఎండి, రిజ్వాన్ ,దువ్వ, వెంకటేశ్వర్లు ఎర్ర, బిక్షపతి, సహదేవులు ,రత్న రావు, తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు భ్రూణ హత్యలు

### బీసీవిద్యార్థిసంఘంజాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్.

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: జూన్ 2**



మునగాల:జిల్లాలోవరుసగా జరుగుతున్న భృణ హత్యలు ప్రైవేట్ హాస్పటల్లో స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ డబ్బుల కోసం పసి పిల్లలను చంపేస్తున్న హాస్పటల్లో పై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో సోమవారం నాడు నూతన డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ గారికి వినతిపత్రం సమర్పించి ఈ సందర్భంగా పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని ఆడపిల్లను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు క్రమక్రమేనా ఇలాంటి సంఘటనలు జరిగితే మాతృత్వమే అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు ,అలాగే జిల్లాలో ప్రైవేట్ హాస్పిటల్లో స్కానింగ్ సెంటర్ లపై నిగా ఉంచాలని డాక్టర్ అనుమతి చీటీ లేకుండా మెడికల్ షాప్ వారు అబార్షన్ టాబ్లెట్ ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ ప్రజలకు అన్యాయం జరిగినట్లు మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని అలాగే ప్రైవేట్ హాస్పటల్ స్కానింగ్ సెంటర్లను,పరిశీలిస్తామని తప్పులు జరిగితే కఠినచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు,ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకుడు మేక నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడానికి కృషి చేస్తా

### శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఈ సంవత్సరన్నర కాలంలో అనేక ప్రతిష్టాత్మక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ ప్రాధాన్యతనిస్తూ సమగ్రాభివృద్ధిని సాధిస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుంది అన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశం మరియు ప్రపంచ స్థాయిలో అగ్ర స్థానంలో నిలిపేందుకు తెలంగాణ రైజింగ్-2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాలలో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించినట్టు ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారన్నారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాల్లో సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవడం జరిగిందని, ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది.ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందిని, అందుకే రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఆయన తెలిపారు.

సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళల సరత్వోముఖాభి





వృద్ధికి ప్రజా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలూ తీసుకొంటోందని , మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు ప్రభుత్వం 'ఇందిరా మహిళా శక్తి మిషన్' పాలసీని ఆవిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని, వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో 21వేల కోట్ల రూపాయలకు పైగా వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిందని, మన జిల్లాలో ఇప్పటి వరకు 20 కోట్ల 37 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసామని తెలిపారు.

మన జిల్లాలో శాంతి భద్రతల విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జిల్లాలో నేరాల నియంత్రణే లక్ష్యంగా, ఏదైనా నేరం జరిగిన వెంటనే ఛేధించాలనే దృక్పథంతో ప్రజలలో సిసిటివిల పైన అవగాహన పెంచి, జిల్లాలోని ముఖ్యమైన కూడళ్ళు, సున్నితమైన ప్రదేశాలు, వ్యాపార సముదాయాలు మొదలగు చోట్ల జిల్లా వ్యాప్తంగా 'నేను సైతం' ద్వారా 6,941 సిసి టివిలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా జిల్లాలో పలు ముఖ్యమైన కేసులు ఛేధించడం జరిగిందని జిల్లా నందు మహిళలు, విద్యార్థుల రక్షణ కొరకు షీ టీమ్ బృందాలను సబ్ డివిజన్ల వారిగా ఏర్పాటు చేయడము జరిగినదని ఆయన తెలిపారు.

ఎవరైన పోకిరీలు మహిళలను వేధించినట్లు అయితే 100 నంబరుకు దయలు చేసి సమాచారము అందించాలని అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమం అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే కార్యక్రమాలను సభాపతి తిలకించారు. అదేవిధంగా అమర వీరుల కుటుంబాలను సన్మానించారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై వివిధ శాఖల నిర్వహించిన ప్రదర్శన స్టాళ్లను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి వీక్షించారు. ముందుగా వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా అధికారులు, ప్రజాప్రతినిదులతో కలిసి రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకల్లో శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా అదనపు ఎస్పీ హనుమంతరావు, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారిగానే కాదు... రైతులకు ఆదర్శం!



### సంప్రదాయ పంటలకు బిన్నంగా పామాయిల్ సాగు చేపట్టిన సూర్యాపేట ఎస్పీ నరసింహ

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, జూన్ 2:**

మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలానికి చెందిన కొండాపురం గ్రామంలో ఒక వ్యవసాయ ప్రేమికుడు అయిన పోలీస్ అధికారి (రైతు) చేసిన ఆరంభం ఇప్పుడు ఆయిల్ పామ్ సాగుకు ప్రేరణగా మారుతోంది. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న మార్గదర్శక సమస్యలకు ప్రత్యామ్నాయంగా నిలుస్తూ, అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్ సాగు ప్రస్తుతం విశేష ఆదరణ పొందుతోంది.పోలీస్ యూనిఫాం ధరించి శాంతి భద్రతల్ని కాపాడే సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ ఇప్పుడు వేరొక పాత్రలో కూడా మెరిసిపోతున్నారు. రైతులకు ఆదర్శంగా. విధుల్లో ఉన్నప్పటికీ వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తూ, సంప్రదాయ పంటలకు భిన్నంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టి, రైతుల్లో కొత్త ఆశలు నింపుతున్నారు.2021-22లో నల్లగొండ జిల్లా ఉద్యాన శాఖ పర్యవేక్షణలో నాటిన ఆయిల్ పామ్ మొక్కలు, ఈ రోజు తొలి పంటను ఇచ్చాయి. తన 8 ఎకరాల తోటలో మొదటి కోతలోనే 3 టన్నుల దిగుబడి సాధించి, ఈ పంటను స్థిర ఆదాయ మార్గంగా నిరూపించారు. మార్కెట్ భరోసా, స్థిర నీటి వనరులతో రైతులు ఈ సాగు వైపు మొగ్గ చూపాలని ఆయన సూచిస్తున్నారు.ఈ విజయవంతమైన ప్రయోగం, ఇప్పుడు ఆయిల్ పామ్ సాగు పై రైతులలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.ఈ కోతలోనే సుమారు 3 టన్నుల దిగుబడి సాధించి ఆయిల్ పామ్ పంటను స్థిర ఆదాయ మార్గంగా నిలబెట్టారు.

పంట కాదు -ఇది పరివర్తన నూతన దిక్సూచి",

స్థిర ఆదాయ మోడల్ ఎస్పీ నరసింహ

ప్రతి నెలా ఫలదీకరణం వస్తోంది. ఇది నెలసరి జీతం లాంటిది. ప్రభుత్వ ఉద్యోగి స్థిర ఆదాయంలా సాగుతుంది. మార్కెట్ సమస్య లేదు. పతంజలి కంపెనీ వంటి సంస్థలు నేరుగా మా తోటకే వచ్చి కొనుగోలు చేస్తున్నాయి. నీటి వనరులు ఉన్న ప్రతి రైతు ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గుచూపాలి." ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు నేరుగా మార్కెట్‌కు బద్ధమైన వ్యాపార లాభాలను పొందగలగడం, ప్రభుత్వ సహకారంతో సాగును సులభతరం చేయడం వంటి అంశాలు ఈ పంట విజయవంతతకు కీలకంగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు.

పతంజలి భాగస్వామ్యం - మార్కెటింగ్‌కి భరోసా

పతంజలి సంస్థ రైతులతో నేరుగా భాగస్వామ్యం ఏర్పరచడం ద్వారా, ఆయిల్ పామ్ సాగులో మార్కెటింగ్‌కి భరోసా కలిగింది. రైతులు పంటను దిగుబడిగా తీసిన వెంటనే తోట వద్దే విక్రయించే అవకాశంతో నష్టాల భయం లేకుండా సాగు కొనసాగించగలుగుతున్నారు. ఈ విజయగాథ ఒక్క నరసింహ గారిదే కాదు ం ఇది ఆయిల్ పామ్ పంటను నమ్మే ప్రతి రైతుకీ మార్గదర్శక సంఘటన.కొండాపురంలో మొదలైన ఈ విజయగాథ ఇప్పుడు మునుగోడుతో పాటు తెలంగాణ రైతాంగానికి కొత్త ఆశగా మారుతోంది.ఆధికారుల ప్రశంస, రైతుల ఆకర్షణ. ఈ విజయవంతమైన తొలి కోత కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి శ్రీ పిన్నపురెడ్డి అనంత రెడ్డి గారు, మునుగోడు నియోజకవర్గ అధికారి రావుల విద్యాసాగర్ గారు, పతంజలి కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీను గారు, ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్ గారు, స్థానిక రైతులు శ్రీను, శంకరమ్మ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## షెడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**శేరిలింగంపల్లి నిలగిరి వార్త**

చందా నగర్ డివిజన్ పరిధిలోని తారానగర్ స్మశాన వాటికలో షెడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంఖుస్థాపన పనులు ప్రారంభం అయ్యాయి. స్మశాన వాటికలో దింపుడు కెల్లం నిర్వహించే ప్రాంతంలో షెడ్డు లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకున్న స్థానికులు కొండ విజయ్ , మారం వేంకట్, రెడ్డి ప్రవీణ్ రెడ్డి లు రూ 1,20,000 లక్షలతో షెడ్డు నిర్మాణ చేపట్టడం కోసం ముందుకు రావడం జరిగింది. ఇట్టి నిర్మాణ పనులను సోమవారం చందానగర్ డివిజన్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, ఓర్సు వేంకటేశ్వర్లు, నరేందర్ భల్లా శాంతి భూషణ్ రెడ్డి, మల్లేశ్ యాదవ్, సందీప్ గుప్తా, శేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి , రవీందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు .

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు




**నాంపల్లి నీలగిరి వార్త జూన్ 02:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన భూభారతి గ్రామసభలు 28 గ్రామపంచాయతీలలోరైతులు రెవెన్యూ సదస్సులలో పాల్గొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని తాసిల్దార్ జి దేవాసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయుడు హెచ్ఎం ఆలంపల్లి గురునాథం జన్మదిన వేడుకలు

- అంగరంగ వైభవంగా నిర్వహించిన కుటుంబ సభ్యులు
- రిటైర్డ్ ఉద్యోగస్తుల భవనంలో జన్మదిన వేడుకలు
- ప్రతి జన్మదినం సేవా కార్యక్రమాలతో కొనసాగింపు
- 80వ పుట్టినరోజు జరుపుకున్న ఆలంపల్లి గురునాథం మహేశ్వరమ్మ





దేవరకొండ నీలగిరి వార్త

జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనని దేవరకొండ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు హెచ్ఎం ఆలంపల్లి గురునాథం మహేశ్వరమ్మ అన్నారు. అన్ని జన్మల్లోకెల్లా మానవ జన్మ గొప్పదని ఎన్నో పుణ్యాలు చేస్తే ఈ జన్మలో మానవజన్మ ఎత్తేమని తెలిపారు. ఆలంపల్లి గురునాథం 80 వ, జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం రిటైర్డ్ ఉద్యోగస్తుల భవనంలో రిటైర్డ్ ఉద్యోగులతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఉద్యోగులు కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన ఆలంపల్లి గురునాథం మహేశ్వరమ్మల రుణం ఎన్ని జన్మలైనా తీర్చుకోలేమని ప్రతి జన్మదినం మా కుటుంబ సభ్యుల కు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు తాడిశెట్టి సుదర్శన్ ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళిలు మాట్లాడుతూ ఆలంపల్లి గురునాథం తన కుటుంబాన్ని ఎంతో చక్కగా తీర్చిదిద్దారని నిజాయితీకి విలువలకు గురునాథం మారుపేరని తెలిపారు. తన జీవితంలో ఎన్నో ఒడిదడుగులు చూసినప్పటికీ నిబద్ధతతో సమాజానికి దిక్సూచిగా ఎదిగారు అని తెలిపారు ఈ సందర్భంగా ఆయనను కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఉద్యోగస్తులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కుమారుడు కోడలు అల్లంపల్లి శ్రీనివాస్ అనిత , కూతుర్లు అల్లుళ్ళు తోడుకునూరి దయానంద్ పద్మశ్రీ, చందా దయాకర్ సువర్ణ, రామిని శ్రీనివాస్ రేవతి, తోటి అల్లుడు వీరేష్, పున్నవెంకటేశ్వర్లు శైలజ, తాడిశెట్టి నరసింహ , అంకం చంద్రమౌళి, కల్లాల సంతోష్ రెడ్డి, గంగిడి దామోదర్ రెడ్డి, విగ్రహాల ఆనంద్, మనవాళ్లు మనమరాలు, భోజనాలను ఏర్పాటు చేసి భోజనాలను చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## కోతులను దేవరకొండ నుండి తరలిస్తున్న మున్సిపల్ అధికారులు

**15వ వార్డులో 72 కోతులు పట్టివేత అమ్రాబాద్ శ్రీశైలం ఫారెస్ట్‌కు తరలింపు**

**కోతుల సమస్యను సమూలంగా పరిష్కరిస్తాం**

**దశలవారీగా కోతుల ఏరివేత**



దేవరకొండ నీలగిరి వార్త

తెల్లారింది మొదలుకొని రాత్రి వరకు పట్టణంలోని 20 వార్డులలో కోతులతో ప్రజలు కోతులు బాబోయ్ కోతులు అంటూ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు అందిస్తున్నారని వాటి పరిష్కారం కోసం చర్యలు చేపట్టడంతో కోతుల సమస్య దశలవారీగా తీరని ఉందని దేవరకొండ మునిసిపల్ కమిషనర్ వై సుదర్శన్ అన్నారు. ఇప్పటికే రెండవ పర్యాయం 15 వ, వార్డులోని షాది ఖానా ఏరియాలో సోమవారం పట్టిన 72 కోతులను అమ్రాబాద్ శ్రీశైలం ఫారెస్ట్ కు తరలించినట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది నీల రవి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ పురపాలకలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

**ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్**



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని స్థానిక పురపాలక కార్యాలయం లో జాతీయ పతాకాన్ని పురపాలక కమిషనర్ వై సుదర్శన్ ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనాబాద్ బాలునాయక్ హాజరయ్యారు అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ప్రాముఖ్యతను ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, డాక్టర్ దూదిపాల వేణుధ రెడ్డి పున్నమి వెంకటేశ్వర్లు, బిక్కు నాయక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నె బోయిన సైదులు ,జయప్రకాష్ నారాయణ ,తఫిక్ ఖాద్రి, శానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ , ఎనీర్వాల్ మెంట్ శక్రు నాయక్ మున్సిపల్ సిబ్బంది జగమంతు , నీల రవికుమార్, చిలువేరు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి వెండి వడ్డానం

**బహుకరించిన రామిని శ్రీనివాస్ రేవతి**

**దాతలను సన్మానించిన ఆలయ కమిటీ**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం లో గల దుర్గామాత అమ్మవారికి హైదరాబాదు వాస్తవ్యులు రామిని శ్రీనివాస్ రేవతి దంపతులు అమ్మవారికి వెండి వడ్డానం (26650) విలువ గలది దేవస్థానం కమిటీ వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు వనం జగదీశ్వర్ మస్న మణిదీప్ చేరిపల్లి ఎల్లయ్య సిరిపోతూ శ్రీరాములు మరియు తొడుపునూరి పద్మ, పున్న శైలజ , గుర్రం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని ఆనాడు సోనియాగాంధీ తెలంగాణ విద్యార్థులు బలిదానాలు చేసుకుంటున్నారని తలంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గడచిన ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలను అన్ని రంగాలలో అలిచివేతకు గురిచేసి అభివృద్ధిని గంగలో కలిపారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన 16 నెలల్లో విద్య వైద్యం ఆరోగ్య రం గాలలో పాటు యువతను నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం లోని రేవంత్ రెడ్డి అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు,మాజీ కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ పురపాలకలో వంద రోజుల ప్రణాళిక





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పురపాలకలో నేటి నుండి 100రోజుల ప్రణాళికలను కొనసాగించాలని కోరుతూ పట్టణాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో నిలబెట్టాలని ఇచ్చిన ప్రణాళికను సోమవారం పురపాలక కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

100 రోజుల ప్రణాళికలో భాగంగా స్థానిక మునిసిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి ర్యాలీ లో మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో పారిశుద్యం మెరుగు పర్చడం, పట్టణ అభివృద్ధికి సంబంధించి ప్రణాళి కలు మరియు నీటి సరఫరాకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ శం కర్, ఏ ఈ రాజు, టి.పి.బి.ఓ. వర్షిత, సీనియర్ అసిస్టెంట్ రాకేష్, ఎన్విరాంన్మెంట్ ఇంజనీర్ సక్కు నాయక్, మెప్మా టి. ఎం. సి. జగమంతు, వార్డు అధికారులు, మునిసిపల్ సిబ్బంది మరియు మహిళా సంఘాల సభ్యులు, ఆర్. పి. లు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డానియల్ జాతీయ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు నల్లగాజాను యాదవ్ పల్ల నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్ పున్న వెంకటేశ్వర్లు సురేష్ దేవేందర్ సైదులు శ్రీధర్ రెడ్డి బిక్కు నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పిఆర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఫిర్యాదు**

**రామావత్ వినోద్ నాయక్**

**ఆల్ ఇండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు**



నీలగిరి వార్త, కొండమల్లెపల్లీ:

కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఎస్పిఆర్ పాఠశాల పేరుతో ప్రభుత్వ అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తున్నా పాఠశాలపై చర్యలు తీసుకోనీ వెంటనే ఆ పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ (ఏఐఎస్ఎస్) దేవరకొండ నియోజకవర్గ నాయకులు రామావత్ వినోద్ నాయక్ సోమవారం హైదరాబాదులోని బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక పాఠశాల గుర్తింపు కలిగి ఉండి అదే పాఠశాల పేరుపై కాకుండా ఎస్పిఆర్ పేరిట అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను మభ్యపెట్టీ మోసగిస్తూ అక్రమ అడ్మిషన్లు చేసిన పాఠశాల మరియు యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి కొండమల్లేపల్లి మండల వ్యాప్తంగా ఎస్పిఆర్ పాఠశాల తో పాటుగా ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను గుర్తించి వాటిపైన కూడా చర్యలు తీసుకోవాలని వారు విద్యాశాఖ అధికారులను కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## ఎల్ఐసి ప్రీమియం పై జీఎస్టీ రద్దు చేయాలి



దేవరకొండ నీలగిరి వార్త

ఎల్ఐసి ప్రీమియం పై జిఎస్టిని రద్దు చేయాలని ఎల్ఐసి ఏజెంట్లు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వి ఎన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తన్నీరు కుమార్, ఉపాధ్యక్షులు తాలూరి శ్రీనివాసరావు అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పేద ప్రజలు పొదుపు పెట్టుబడికి లోనస్ గ్యారెంటీ లేకుండా లాయర్ టీ పేరుతో పెట్టుబడికి భద్రత లేకుండా చేస్తున్నారని దీన్ని తమ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. పాలసీదారులకు జీఎస్టీ పేరుతో ప్రీమియం లో జిఎస్టి భారం పెంచి నష్టపరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగం లో గల ఎల్ఐసి నిర్వీర్యం చేసి ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు లబ్ధి చేకూరే విధంగా నిబంధనలను విధిస్తూ ఏజెంట్లకు విరుద్ధంగా నష్టం జరిగే విధంగా చర్యలు చేపడుతున్నారని దీని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇదే విధానాలు కొనసాగినట్లయితే కేంద్ర కమిటీ భవిష్యత్తు కార్యచరణ ద్వారా తమ కార్యచరణ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం సమావేశంలో డిమాండ్లను తీర్మానించారు.

(1) కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని, (2) ఎల్ఐసి పాలసీలపై జిఎస్టిని రద్దు చేయాలని, (3) ఎల్ఐసి ఏజెంట్లకు కనీస పింఛన్ 9000 నిర్ణయించాలని,( 4) పాత పింఛన్ విధానాన్ని పునర్ధరించాలని (5) ప్రభుత్వ రంగ బ్యాంకులను ఇన్సూరెన్స్ కంపెనీలను బలోపేతం చేయాలి,( 6) సాదరణ భీమా కంపెనీలను విలీనం చేయాలని పలు డిమాండ్లను తీర్మానించారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చిన్న రామస్వామి అధ్యక్షులు కే. రమన్ కోశాధికారి ఆర్ మోతీలాల్ , బ్రాంచ్ కార్యదర్శి ఎల్ . పర్వత రెడ్డి, బ్రాంచ్ నాయకులు వెంకటనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షులు పరంధాములు, ఇప్ప , లక్ష్మారెడ్డి, ఎం. దామోదర్ రెడ్డి ,ఎన్. రవి కుమార్, మంగ్యానాయక్ పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వాలను గద్దెదించాలి

**తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కృషి చేయాలి: ఎమ్మెల్సీనెల్లికంటి సత్యం**



గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 2:

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక వర్గాల కొమ్ముకాస్తూ శ్రామిక వర్గాలను అణగదొక్కే కుట్ర చేస్తుందని అందులో భాగంగానే ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను తుదముట్టిస్తున్నారని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ పార్టీ కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం సిపిఐ గట్టుప్పల 2 వ మండల మహాసభ వెల్మకనె గ్రామంలో మాదగాని యాదయ్య ప్రగణంలో నిర్వహించగా మహాసభకు కారింగు శ్రీను అధ్యక్షత వహించారు 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలతో ప్రజాధనం దోచుకు తిన్నారని ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ దోషిగా నిలబడడం సిగ్గుచేటన్నారు. ప్రజలను పక్కదో పట్టించే ప్రకటనలతో కేసిఆర్ కవిత డ్రామాలాడుతున్నారని ఆరోపించారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిష్పక్షపాతంగా అమలు పరచాలని కోరారు. సంక్షేమ పథకాల అమలులో అధికారులు అక్రమాలకు తావివ్వకుండా చూడాల్సిన బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాస్ తదితర పథకాల అమలులో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారు వెంకటేశ్వర్లు, నలపరాజు రామలింగయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు బి. లాలయ్య ,చాపల శ్రీనివాస్, గట్టుపల్ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చలం పాండురంగారావు, జగన్, ఏ ఐ వై ఎఫ్ నాయకులుగడ్డం నవీన్, కట్ట దశరథ ,రాపోలు సత్తయ్య, ధనుంజయ, ముత్యం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన మండల కార్యవర్గం నియామకం



నీలగిరి వార్త, సూర్యాపేట:-

భారతీయ జనతా పార్టీ సూర్యాపేట మండల కార్యవర్గ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నూతన మండల కమిటీని ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శులుగా జ్యోతుల యుగేందర్, మొండికత్తి శివాజీ, ఉపాధ్యక్షులుగా తండు అంజయ్య గౌడ్, మామిడి అనసూయ, పచ్చిపాల సైదులు, వాంకుడోత్ నాను నాయక్, కార్యదర్శులుగా మాధగోని శ్రీనివాస్, పోల వెంకటేశ్వర్లు ,పల్స శ్రీనివాస్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, కోశాధికారిగా గుర్రం గణేష్ రెడ్డిలను నియమించారు... భారతీయ జనతా యువ మోర్చా మండల అధ్యక్షులుగా మోదాల శ్రీనివాస్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా సూదిరెడ్డి రామకృష్ణారెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షులుగా ముద్దం రజిత రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా అనుముల శశిధర్, దళిత మోర్చా మండల అధ్యక్షులుగా మామిడి వెంకన్న, గిరిజన మోర్చా మండల అధ్యక్షులుగా లునావత్ రవీందర్ నాయక్ లను నియమించారు.. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను సంకినేని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. మరియు ఇటీవల జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన ఉప్పు శ్రీనివాస్‌ను సంకినేని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పరిపాలనలో దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకు వెళ్తుందని, ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్పి ప్రపంచ దేశాలకు మన శక్తిని చూపెట్టడం జరిగిందని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసేలా పాకిస్తాన్ చేస్తున్న కవ్వింపు చర్యలను తిప్పి కొట్టారు. రాబోయే రోజుల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలో ఆర్థిక వ్యవస్థలో దేశం మొదటి స్థానంలోకి రాబోతుందని తెలిపారు... నూతనంగా ఎన్నికైన మండల సభ్యులందరూ మండలంలో పార్టీ పటిష్టత కోసం సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు.

## గోగువారి గూడెంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



నీలగిరి వార్త/ జూన్ 2/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

మిర్యాలగూడ మండలం గోగువారి గూడెం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు పంచాయతీ కార్యదర్శి జగదీష్ జెండా ఆవిష్కరించారు. ఎందరో అమరవీరుల త్యాగ ఫలితం నేటి తెలంగాణ సిద్ధించిందని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బంధన కంటి ఝాన్సీ రాణి, మైలపల్లి వెంకటేశ్వర్లు, ఊట్ల వెంకన్న, దైద మురళి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరి వార్త: జూన్ 2

మునగాల: జూన్10,11,12 తేదీలలో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న పార్టీజిల్లా కమిటీసభ్యులకు,మండలకమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు.కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుబారం మోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతం చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరోపక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈదేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సృష్టిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. విద్య,వైద్యం,ఉద్యోగాలు, ఉపాధి నేటికీ తెలంగాణప్రజలకు అందలేదన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు.ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్రకమిటీసభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నాగారపు పాండు, మట్టి పెళ్లి సైదులు, కోట గోపి,జిల్లాకమిటీసభ్యులు పల్లె వెంకటరెడ్డి, బెల్లం కొండ సత్యనారాయణ, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, వీరబోయిన రవి, వట్టెపు సైదులు, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, కొప్పుల రజిత,మిట్టగనుపుల ముత్యాలు, కొదమగుండ్ల నగేష్, దుగ్గి బ్రహ్మం, జూలకంటి విజయలక్ష్మి,మేకన బోయిన శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

### జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి




జనగామ నీలగిరి వార్త.

జనగామ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకొని నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీకేఎం గవర్నమెంట్ కళాశాలలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దినోత్సవం అనేది తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ పండుగ అయితే ఈ రోజున ఈ పండుగ జరుపుకుంటున్నాము అంటే ఎంతోమంది అమరవీరుల త్యాగఫలం, విద్యార్థుల పోరాటం, ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర, వివిధ రకాల కార్మిక కర్షక సంఘాల పోరాటాల ఫలితంగా మన తెలంగాణ ప్రజలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో జీవిస్తున్నాము అని చెప్పడం జరిగింది. అయితే ఈ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని పదవ బెటాలియన్ ఎన్సిసి, వరంగల్, కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రామదురై ఆజ్ఞ మేరకు సి కె ఎం గవర్నమెంట్ కళాశాలలో ఎన్సిసి ఆధ్వర్యంలో యోగ మొక్క లు నాటే కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ యోగా అనేది మన ప్రధానమంత్రి చెప్పినట్లు ఒక భూమి కోసం యోగా, ఒక ఆరోగ్యం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ యోగాను తమ దినచర్యలో చేర్చుకోవాలని మొత్తం శ్రేయస్సు కోసం దేశం యొక్క సాంప్రదాయం జ్ఞానంలో గర్వపడేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ అనిల్, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, డాక్టర్ ఆయేషా, సూపరిండెంట్ శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, పాష, రామరాజు, రాజు, సురేష్ తదితర నాన్ టీచింగ్ సిబ్బంది , గెస్ట్ ఫ్యాకల్టీ ఎన్సిసి విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలను వెంటనే అందుబాటులోకి తేవాలి

### రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రధానమంత్రి స్వస్థ్య యోజన సురక్ష యోజన (పి ఎం ఎస్ ఎస్ వై) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోహీటింగ్ వెంటిలేషన్ ఎయిర్ కండిషన్ (హెచ్ వ్యాక్) సిస్టం మరమ్మతులు చేసి తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. వరంగల్లోని కుష్మహల్ లో సోమవారంతెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతరం మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఖుష్మహల్ లోని ప్రాంగణంలో ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి ఎంజీఎం, కా కతీయ మెడికల్ కళాశాలలోని పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్వహణ, వైద్య సేవలు, రిక్రూట్మెంట్ తదితర అంశాలపై సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో వైద్య సేవలు దేశంలో వివిధ రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా మౌలిక సదుపా యాల కల్పనతో పాటు ఎక్విప్మెంట్లను ఆసుపత్రులకు సమ కూర్చి వైద్య సేవల బలోపేతానికి నిర్దిష్టమైన విధానాలను రూపొందించి అమలు చేస్తోందని తెలిపారు. ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం విశ్వాసం పెరిగేలా మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఆసుపత్రికి వచ్చే



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో ఏర్పాటుచేసిన హెచ్ వ్యాక్ సిస్టం పనిచేయకపోవడంపై కారణాలు తెలుసుకొని, అలసత్వాన్ని వీడి అధికారులు త్వరితగతిన రిపేరు చేయించాలన్నారు. పి ఎం ఎస్ ఎస్ వై, ఎంజీఎం ఆసుపత్రి నిర్వహణలో గల లోపాలపై మంత్రి సమీక్షించి, వాటిని అధిగమించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పలుమార్లు ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీలు చేసి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. గత కొన్ని రోజులుగా ఎంజీఎం, పిఎంఎస్సై ఆసుపత్రుల నిర్వహణపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ ఆస్పత్రుల సమర్థ నిర్వహణకు, బలోపేతానికి కావలసిన అవసరాలపై పది రోజులలోగా సంపూర్ణ నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంజిఎం పిఎంఎస్ఎస్వై ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు డాక్టర్ కిషోర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన తహశీల్దార్ సునీతా ఎలిజబెత్



ముదిగొండ నీలగిరి వార్త జూన్ 2.



ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ అనంతరం తెలుగు తల్లి చిత్ర పటానికి సిబ్బందితో కలిసి పూల మాలలు వేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధికై తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అంకితమిచ్చిన అమరవీరులకు, ఉద్యమకారులకు శతకోటి వందనాలు తెలియజేస్తూ రెవిన్యూ,పోలీస్ సిబ్బందితో కలిసి తెలంగాణ అమర వీరులకు రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు విచ్చేసిన రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు తూర్పు శాసన సభ్యురాలు కొండ సురేఖ కి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి, తెలంగాణ పోరాట యోధులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, నగర ప్రముఖులకు, కార్పొరేటర్లకు, అధికారులకు, మీడియా ప్రతినిధులకు, నగర ప్రజలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలు అర్పించిన అమరులందరికి ఘన నివాళులర్పిస్తున్నాను. ప్రజలు పోరాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో ప్రజాస్వామిక శకం ఆరంభమైంది.మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల అనతి కాలంలోనే అభివృద్ధి పథంలో పయనిస్తూ రాష్ట్రాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి నిరూపించారు.

మన రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రగతిశీల విధానాలు, వినూత్న కార్యక్రమాలు, చేపట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా కనివిని ఎరగని రీతిలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, పేదల పక్షపాతిగా నిలుస్తున్నాం.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మన మహానగరం అగ్రగామిగా నిలుస్తున్నది. నగర ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల నిబద్ధత, సమన్వయయే దీనికి ప్రధాన కారణమని తెలియజేస్తున్నాను.

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో నగర అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు తెలియజేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది.

భారత ఉత్తమ వారసత్వ నగరంగా పేరుందిన ఓరుగల్లు ఘన చరిత్రను విశ్వవ్యాప్తం చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చొరవతో ఇటీవల మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్ నగరంలో పర్యటించారు. ఇది నగరానికి గర్వకారణం. రానున్న రోజుల్లో ప్రపంచంలోని వివిధ దేశాల పర్యాటకులు ఓరుగల్లు నగరాన్ని సందర్శిస్తారని ఆశిస్తున్నా.

వరంగల్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. గ్రేటర్ వరంగల్ నగరం రానున్న రోజుల్లో టూరిజం హబ్ గా ఏర్పడేందుకు నాంది కానుందని తెలియజేస్తున్నాను.

గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి నీడ కల్పించాలనే సదుద్దేశంతో ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది జనవరి 26న ప్రారంభించిన ఈ పథకం వడివడిగా అడుగులు వేస్తుంది. ఈ పథకం కింద %+జొవీజ% పరిధిలోని 66 డివిజన్ లలో 8 వేల 75 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించగా, అర్హత గల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి ప్రొసీడింగ్ అందజేస్తున్నాం.

ప్రజలు ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జనవరి 26 నుండి ప్రారంభించి అర్హులైన ప్రతి కుటుంబానికి వరంగల్ వ్యాప్తంగా నూతన రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నాం.నగర ప్రజల చిరకాల వాంఛ అయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం చేపట్టుటకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు 4170 కోట్ల రూపాయలు మంజూరు చేయగా ప్రముఖ కన్సల్టెన్సీ ద్వారా సమగ్ర పతక నివేదికను సిద్ధం చేసి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.భూగర్భ మురుగునీటి పథకం క్రింద గ్రేటర్ వరంగల్లోని 66 డివిజన్లను 11 జోన్ లుగా విభజించి 220 %మీాణ% సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రాలు (%బూ% లు) మరియు ప్రతి ఇంటికి టాయిలెట్ నుండి మురుగు నీటిని సేకరించి శుద్ధి కేంద్రం వరకు 3500 కిలోమీటర్ల పైప్లైన్ ఏర్పాటు చేయడం జరుగుతోంది.గతంలో కంటే ఈసారి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రంలోకి ప్రవేశించడంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున గ్రేటల్ వరంగల్ యంత్రాంగం అప్రమత్తమయ్యింది.

బల్దియా లోని ఇండోర్ స్టేడియంలో మే నెల 2వ తేదీ నుండి 31 తేదీ వరకు పిల్లల కొరకు ప్రత్యేక వేసవి శిబిరాలు నిర్వహించి బ్యాడ్మింటన్, జూడో, టేబుల్ టెన్నిస్, చెస్ మరియు యోగ వంటి క్రీడల్లో శిక్షణతో పాటు అరటిపండ్లు, కోడిగుడ్లు, బిస్కెట్లు మజ్జిగతో కూడిన పౌష్టికాహారాన్ని ఉచితంగా అందజేశాం.

స్వచ్ఛ సర్వేక్షన్ 2024 పోటీకి సిద్ధమయ్యాం. గ్రేటర్ వరంగల్ కు మెరుగైన ర్యాంకు సాధనే లక్ష్యంగా గౌరవ కార్పొరేటర్ల సహకారంతో సిటిజన్ ఫీడ్ బ్యాక్ అంశంలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈసారి నగరానికి ఉత్తమ ర్యాంకు దక్కుతుందని ఆశిస్తున్నాను.వరంగల్ మహానగరాభివృద్ధికి సహకరిస్తున్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు వరంగల్ తూర్పు శాసన సభ్యురాలు కొండ సురేఖకి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్.నాగరాజు కి, పరకాల శాసనసభ్యులు శ్రీ.రేవూరి ప్రకాష్ రెడ్డి కి, స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరికి, హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కి, గౌరవ వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద కి, బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే కి, వరంగల్ మహానగర పాలక సంస్థ కార్పొరేటర్లకు మరియు అధికారులకు మరొకసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

## జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి డాక్టర్ సత్య శారద.జిల్లా పరిషత్ సీఈవో, రామిరెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ పి. వి. నంద కుమార్ రెడ్డి జాతీయ జెండా ఎగుర వేసారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణలో వైద్య విద్యా అభివృద్ధి కోసం మన వంతు క్రుషి చేయాలని సందేశం ఇచ్చారు.

## మంత్రి సురేఖ నుంచి ఉత్కృష్ట్ సేవ పతకం అందుకున్న మిల్స్ కాలనీ కానిస్టేబుల్ అప్పని వెంకటేశ్వర్లు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా సోమవారం తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఉత్కృష్ట్ సేవ పతకం అందుకున్న మిల్స్ కాలని పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ అప్పని వెంకటేశ్వర్లు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డానియల్ జాతీయ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు నల్లగా జాను యాదవ్ పల్ల నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్ పున్న వెంకటేశ్వర్లు సురేష్ దేవేందర్ సైదులు శ్రీధర్ రెడ్డి బిక్కు నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ మీటింగ్




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

బక్రీదు పండుగ సందర్భంగా కమిషనర్ పోలీస్ ఆదేశాల మేరకు డిసిపి సెంట్రల్ జోన్ దిశా నిర్దేశం మేరకు సోమవారం ముస్లిం పెద్దలు హిందూ పెద్దలు క్రిస్టియన్ పెద్దలు అన్ని మతాల వారితో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ యొక్క మీటింగ్లో పెద్దలు నగర కార్పొరేటర్ సుభాన్ మాజీ కార్పొరేటర్ పాషా ఇతర బిజెపి విహెచ్పి పెద్దలు వారి యొక్క అభిప్రాయాలను సమస్యలను తెలియజేయడం జరిగింది . మేమందరం కలిసి మెలిసి ఉంటామని మతసామరస్యం విషయంలో ఎప్పుడు ముందుంటామని గోవేద విషయంలో ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా పండుగను మంచి వాతావరణంలో జరుపుకోవాలని, సోషల్ మీడియాలో ఎలాంటి దుష్ప్రచారాలను ఎవరు చేసినా కట్టంగా వ్యవహరిస్తామని చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించడంలో పోలీసు వారు ప్రజలందరికీ సహకరిస్తారని ఏ చిన్న విషయమైనా పోలీసు దృష్టికి తీసుకొచ్చి రావాలని ఎవరి మనోభావాలు దెబ్బ తినకుండా దెబ్బతీయకుండా ప్రశాంత వాతావరణంలో సామరస్యమైన వాతావరణంలో పండగలు జరుపుకోవాలని ప్రజలందరికీ పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఏ చిన్న సమస్య వచ్చినా కూడా అందరూ దండగా ఉండి పరిష్కరిస్తామని

అందరూ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల సమాజంలో నేరాలు సంఖ్య తగ్గించవచ్చునని ఏసిపి నందిరాం నాయక్ హామీ ఇవ్వడం జరిగింది.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు



నాంపల్లి నీలగిరి వార్త జూన్ 02:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి గ్రామసభలు 28 గ్రామపం చాయతీలలో రైతులు రెవెన్యూ సదస్సులలో పాల్గొని తమ సమ స్యలు పరిష్కరించుకోవాలని తాసిల్దార్ జి దేవాసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కాశిబుగ్గ చౌరస్తాలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

భారతీయ జనతా పార్టీ కాశీబుగ్గ మండల అధ్యక్షులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు కాశీబుగ్గ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు బీజేపీ కాశీబుగ్గ చౌరస్తా నాలుగు సింహాలు వద్ద బీజేపీ కాశీబుగ్గ మండలం అధ్యక్షులో 12 వ తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలో భాగంగా తెలంగాణ చిన్నమ్మ స్వర్గీయ సుష్మాస్వరాజ్ కు బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ మాలర్పణ చేసినారు ,తరువాయి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ మువ్వెన్నల జెండా ను ఎగిరవేసారు, తరువాత మండల అధ్యక్షుడు అపురూప రజనీష్ నేత అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సమావేశం ను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రధాన మంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ కోసం విభజన హామీలే కాక లక్షలాది కోట్ల అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్రం నలుమూలల జాతీయ రహదారులు నిర్మాణం ఆ విధంగా మామునూర్ ఎయిర్పోర్ట్ కి నిధులు సమ్మక్క-సారక్క ట్రైబల్ యూనివర్సిటీ,రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే స్టేషన్ ల ఆధునికరణ,రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పనిని ఎయిమ్స్ హాస్పిటల్ ని మన వరంగల్ నగర అభివృద్ధి కి స్మార్ట్ హెరిటేజ్ అమృత్ పథకాల నిర్మాణాలకు కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేసినా తెలంగాణ అభివృద్ధి కి కట్టుబడి నిరంతరం తెలంగాణ ప్రజల అభివృద్ధికి రాష్ట్ర బిజెపి తో కలసి పని చేస్తున్నారు అని అన్నారు .ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరుపుతున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్న ఎవరు కూడా తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్నవారు కాదు అయినప్పటికి సీఎం రేవంత్ రెడ్డి ఉత్సవాలు నిర్వహించడం సమంజసంగా లేదని బిజెపి భావిస్తుంది మంత్రి సురేఖ కానీ పొంగులేటి కానీ తెలంగాణ ఉద్యమం లో సంబంధం లేనివారు అని అన్నారు , తదనంతరం కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యమకారులను గణంగా సన్మానించడం జరిగింది ఇ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి,గడల కుమార్,మార్టిన్ లూథర్,బైరి మురళి కృష్ణ,కుచన క్రాంతి,బైరి శ్యామ్,కోమాకుల నాగరాజు,కందుకూరి శ్రీనివాస్,కోట సతీష్, బొడ్డు రాకేష్,రాఘవాచారి, అల్లి అజయ్,గబ్బెట ప్రవీణ్,గాదె భిక్షపతి,మామిడాల సతీష్,గుర్రపు సత్యనారాయణ బోడా విజయ్,ముంద్రటి వెంకటేశ్వర్లు, పల్లకొండ కోటి, ముచ్చెర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగల్లులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన ఉద్యమకారులకు, నగర ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, విద్యార్థులకు, పాత్రికేయులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవశుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రిగా ఈ వేడుకల్లో రెండవసారి పాలుపంచుకోవడం నాకెంతో ఆనందంగా ఉంది.

తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను అర్థం చేసుకొని దశాబ్దాల మన తెలంగాణ ఏర్పాటు కలను సాకారం చేసిన నాటి యూపీఏ ఛైర్ పర్సన్ సోనియాగాంధీకి, నాటి ప్రధాన మంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్‌కి మరోసారి తెలంగాణ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

నీళ్ళు, నిధులు, నియామకాలు నినాదంతో మనం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దకాలం దాటిపోయింది. డిసెంబర్ 7, 2023న ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడు మనం రెండో ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాం.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి యువత, మహిళలు, రైతుల ఆశలు నెరవేర్చడానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వచ్చాం. అదే సందర్భంలో అమరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి పలు కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేము ప్రమాణస్వీకారం చేసిన నాడే చెప్పాం... మేము పాలకులం కాదు... సేవకులమని. నాటి నుంచీ నేటివరకూ అదేమాటకు మేము కట్టుబడి ఉన్నాం. ప్రజాశ్రేయస్సే ప్రథమ కర్తవ్యంగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నాం.ప్రజాప్రభుత్వం ఏర్పడేనాటికి తెలంగాణ రాష్ట్రానికి అధికారికంగా ఒక గీతం లేకపోవడం లోపంగా కనిపించింది. అందుకే, ఉద్యమకాలంలో ఉవ్వెత్తున స్ఫూర్తి రగిల్చిన సహజ కవి అందెశ్రీ రచించిన "జయజయహే తెలంగాణ జననీ జయకేతనం.." గీతాన్ని అధికారిక గీతంగా ప్రకటించుకున్నాం.

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షల ప్రతిరూపంగా 'తెలంగాణ తల్లి' నిలువెత్తు విగ్రహాన్నిరాష్ట్రానికి గుండెకాయ వంటి సచివాలయంలో ఆవిష్కరించుకున్నాం. రాష్ట్రాన్ని సూచించే సంక్షిప్త అక్షరాలను టి.ఎస్ స్థానంలో టిజీ గా పునరుద్ధరించాం. హైదరాబాద్ కోఠీలోని మహిళా యూనివర్సిటీకి తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా నామకరణం చేయడంతో పాటు కీర్తిశేషులైన అనేక మంది ప్రముఖులను స్మరించుకునే నిర్ణయాలు తీసుకున్నాం.

తెలంగాణ ఆవిర్భావం తర్వాత గత దశాబ్ద కాలంలో రాష్ట్రం ఆశించిన పురోభివృద్ధి సాధించలేదు. పైగా సంక్షేమం సన్నగిల్లింది. రాష్ట్రం అప్పులపాలైంది. రాష్ట్ర రుణం దాదాపు పదిరెట్లు పెరిగింది. ఈ నేపథ్యంలో ఏడాదిన్నర క్రితం మన ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

రాష్ట్రంలో పారదర్శక పాలన సాగించాలన్న మా సంకల్పానికి అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై శాసన సభ వేదికగా శ్వేతపత్రం సమర్పించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పదేళ్లలో విధ్వంసమైన ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకుంటూ అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను క్రమక్రమంగా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం.

తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు.

తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు

తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది.

తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది.

ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది.

ఆడబిడ్డలకు అండదండలు

ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్నసంకల్పంతోప్రభుత్వంఅనేకకార్యక్రమాలు చేపట్టింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారు. శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించింది. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగింది.

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్లు, స్కూలు యూనిఫారాలు కుట్టుపని మహిళలకు అప్పగించాం.

పెట్రోల్ బంకుల నిర్వహణ, బడా పారిశ్రామిక వేత్తలకు మాత్రమే సాధ్యమయ్యే సోలార్ పవర్ ప్లాంట్ల నిర్వహణ వంటివి కూడా మహిళా సంఘాలకు అప్పగిస్తున్నాం. డ్వాక్రా (ఎస్‌హెచ్‌జి) మహిళలు బస్సులు కొనుగోలుచేసి, దాదాపు వెయ్యి బస్సులు ఆర్టీసీకి లీజుకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. ఇప్పటికే కొన్ని వందల బస్సులు ఆర్టీసీకి లీజుకు ఇవ్వడం జరిగింది. రాబోయే రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, గోదాములు ఏర్పాటుచేయించాలని ప్రభుత్వం భావిస్తోంది.

రైతులకు రుణవిముక్తి

దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా, దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. 20,617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశాం.

రైతు సంక్షేమం కోరే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వ్యవసాయ యోగ్యమైన భూమికి ఎటువంటి పరిమితులు లేకుండా రైతుభరోసా పథకం కింద రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని ఎకరాకు 10 వేల రూపాయల నుంచి 12 వేల రూపాయలకు పెంచడం జరిగింది. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతోంది.

రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమచేయడం జరుగుతోంది.

సన్నధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నాం. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం చేకూరడంతో పాటు, రాష్ట్రంలో సన్నధాన్యం దిగుబడి కూడా భారీగా పెరుగుతోంది. గత వానాకాలం సీజన్ లో రాష్ట్రంలో 24 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకాల ధాన్యాన్ని కొనుగోలు చేసి 12 వందల కోట్ల రూపాయలను, ఈ యాసంగి సీజన్ లో ఇప్పటివరకు 21 లక్ష మెట్రిక్ టన్నుల సన్నధాన్యాన్ని కొనుగోలు చేసి 11 వందల కోట్ల రూపాయలను రైతులకు బోనస్ గా చెల్లిస్తున్నాం. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ఏడాది వానాకాలం యాసంగి సీజన్‌లలో పౌర సరఫరాల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 8 వేల కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరకు 28వేల కోట్ల రూపాయల విలువ చేసే ఒక కోటి 22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. గత ఏడాది రెండు సీజన్లలో కలిపి తెలంగాణ రాష్ట్రంలో మన ఇందిరమ్మ ప్రభుత్వంలో 2 కోట్ల 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతన్న దేశానికే ఆదర్శంగా నిలిచారు.

వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నాం. ప్రజలు కోరిన భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూభారతి-2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ హక్కుల రికార్డులను పక్కాగా నిర్వహించడానికి, భూ యజమానులకు భరోసా కల్పించడానికి, తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూ భారతి చట్టాన్ని ఆదర్శవంతంగా తీసుకువచ్చాం.

గతంలో ధరణి పోర్టల్ కారణంగా తెలంగాణ ప్రజానీకం, ముఖ్యంగా రైతాంగం ఎదుర్కొన్న సమస్యలు వర్ణనాతీతం.

తరతరాలుగా తమ యాజమాన్యంలో ఉన్న భూములపై హక్కులు కూడా కోల్పోవలసి వచ్చింది. లక్షలాదిమంది రైతులు మనోవేదనకు గురయ్యారు. రైతాంగాన్ని, భూ యజమానులకు ఈ సమస్యల నుంచి శాశ్వత విముక్తి కల్గించేలా, సమగ్రంగా అధ్యయనం జరిపి భూ భారతి చట్టాన్ని ఏప్రిల్ 14వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం జరిగింది. 17వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా నాలుగు మండలాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ నాలుగు మండలాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెంకటాపూర్ మండలం కూడా ఒకటి.మే 5వ తేదీ నుంచి 28 జిల్లాల్లోని 28 మండలాల్లో అమలు చేస్తున్నాం. ఇందులో వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండలాన్ని పైలట్ గా తీసుకోవడం జరిగింది. రేపటి నుంచి ఈ ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టాన్ని రాష్ట్రంలోని అన్ని మండలాల్లో అమలు చేయబోతున్నామని చెప్పడానికి గర్వపడుతున్నాను ఈ చట్టం ద్వారా వరంగల్ జిల్లాలో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని హామీ ఇస్తున్నాను. ఆనాటి ముఖ్యమంత్రి గారు చెప్తే వినలేదన్న కోపంతో %ఎ=ూ / ఎ=ూ% వ్యవస్థను రద్దు చేశారు.

రెవెన్యూ సేవలు గ్రామ స్థాయి వరకు అందించాలనే లక్ష్యంతో మా ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారులను ఒకటి రెండు రోజుల్లో నియమిస్తున్నాం. వీరి సేవలు ఈ జిల్లాలో కూడా అందుబాటులోకి వస్తాయి.

రాష్ట్రంలో భూములకు సంబంధించి అనేక పంచాయితీలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జత పరచడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో సర్వే విభాగం పాత్ర మరింత క్రియాశీలం కానుంది. భూ భారతి చట్టంలో పేర్కొన్న విధంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ఇప్పుడున్న సర్వేయర్లకు అదనంగా మరికొంత మంది సర్వేయర్లు అవసరమవుతారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఒకవైపు ఆరు వేల మంది లైసెన్స్ సర్వేయర్లను తీసుకోవడం, మరోవైపు సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టులు భర్తీ చేయడం ఇంకొవైపు భూముల సర్వేకు అవసరమైన అత్యాధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నాం. దీనివల్ల ఈ జిల్లాలో కూడా భూ సమస్యలకు మార్గం సుగమం కానుంది.ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి రెవెన్యూ శాఖలో భాగమైన స్టాంప్స్ %ఆ% రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టాం. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా అవినీతి రహితంగా సేవలు అందించేలా పారదర్శకమైన రిజిస్ట్రేషన్ వ్యవస్థను తీసుకువస్తున్నాం. ఇందులో భాగంగా ఈరోజు నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్నాం.

నిరుపేదలకు సన్నబియ్యం

గత ప్రభుత్వం వరంగల్ లో కాళోజీ కళాక్షేత్రానికి శంకుస్థాపన చేసి గాలికి వదిలేసింది. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళాక్షేత్రం పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిచుకోవడం జరిగింది.

80 కోట్ల రూపాయల వ్యయంతో వరంగల్ లో నిర్మిస్తున్న సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయ భవనం (కలెక్టరేట్) పనులు శరవేగంగా పూర్తి చేస్తాం.

వరంగల్ జిల్లాలోని ప్రతిష్టాత్మకమైన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ పనులను చిత్తశుద్ధితో అన్నీ హంగులతో త్వరలోనే పూర్తి చేస్తాం. గత కొన్ని రోజులుగా మా ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఇప్పటికే ఇక్కడికి కొన్ని కంపెనీలు వచ్చాయి. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో కూడా కొన్ని కంపెనీలు ఇక్కడికి రావడానికి అంగీకరించాయి.

వన మహోత్సవంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో 2024 సంవత్సరానికి 25,85,600 మొక్కలు నాటి 101 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగింది.

గ్రీన్ హెరిటేజ్ పాకాల బయో డైవర్సిటీ పార్కును అభివృద్ధి చేయడం జరుగుతున్నది. భద్రకాళి ఆలయం చుట్టూ మాడ వీధులు, రాజ గోపురాలు, భద్రకాళి చెరువు కట్ట నిర్మించడానికి నిర్ణయించిన నేపథ్యంలో 382 ఎకరాలలో విస్తరించి ఉన్న భద్రకాళి చెరువు పూడికతీత పనులు శరవేగంగా సాగుతున్నాయి. వరంగల్ జిల్లాలో మహాలక్ష్మి పథకం కింద కోట్లాది మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని, గృహలక్ష్మి పథకం ద్వారా వేలాదిమంది మహిళలు ఉచిత సిలిండర్ల పథకాన్ని, గృహ జ్యోతి పథకం కింద లక్ష మందికి పైగా కుటుంబాలు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ను ఉపయోగించుకుంటున్నారు.

బ్యాంకు లింకేజి కింద 7933 స్వశక్తి మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి 475 కోట్ల రుణాలు మంజూరు చేసి రికవరీ చేసినందుకు గాను వరంగల్ జిల్లాకు రాష్ట్ర స్థాయి అవార్డు లభించినందుకు అభినందనలు తెలియ జేస్తున్నాను.75 వేల వ్యవసాయ బావులకు 24 గంటల ఉచిత విద్యుత్ అలాగే 250 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న నాయి బ్రాహ్మణులకు, క్షురకులకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నాం.

జిల్లాలో ఖరీఫ్ లో లక్ష 22 వేల 340 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసి 62 కోట్ల రూపాయలు బోనస్ చెల్లించాం. రబీ సీజన్ లో జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, 187 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు లక్ష 62 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాము. అకాల వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉండి తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాం. ఖరీఫ్ సీజన్లో సంబంధించి విత్తనాలు, ఎరువులు తగినంతగా స్టాక్ అందుబాటులో ఉంచి నకిలీ విత్తన, ఎరువుల కొరత అరికట్టుటకు కఠిన చర్యలు తీసుకుంటున్నాం.

తెలంగాణ రాష్ట్రానికి మరో అరుదైన గుర్తింపు లభించింది. వరంగల్ జిల్లాలో ప్రత్యేకంగా పండించే చపాటా మిర్చికి భౌగోళిక గుర్తింపు (జీఐ ట్యాగ్) లభించింది. దీంతో ఈ మిర్చికి అంతర్జాతీయంగా గుర్తింపు లభించింది. చపాటా మిర్చి జీయో ట్యాగ్ పొందడంతో రాష్ట్రం నుంచి జీఐ ట్యాగ్ పొందిన ఉత్పత్తుల సంఖ్య 18కి చేరింది.

మార్పు రావాలని ఈ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజానీకం ఎన్నుకుంది. వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా, ఎలాంటి భేషజాలకు పోకుండా ఈ ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తుంది.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నా కూడా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాగా పని చేస్తుంది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులందరం రాష్ట్ర ప్రజల బాగోగుల కోసం చిత్తశుద్ధితో నిత్యం మీతోనే ఉండి మీకు అండగా ఉంటామని ఈ 12వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను.

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకి, రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కి, రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ కి, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కి, పార్లమెంట్ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసనసభ్యులకు, గౌరవ స్థానిక ప్రజా ప్రతినిధులకు, న్యాయమూర్తులకు, సిటీ పోలీస్ కమిషనర్ కి, జిల్లా కలెక్టర్ కి, జిల్లా అధికారులకు, తెలంగాణ ఉద్యమకారులకు, మీడియా ప్రతినిధులకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు.ఖ

## తెలంగాణ భవన్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి ప్రజల 70 ఏండ్ల కలను సాకారం చేసిన మహానేత కేసీఆర్ పేరు ప్రతిష్టలు సూర్యచంద్రులు ఉన్నంత కాలం కలకాలం నిలిచి ఉంటాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. కేసీఆర్ వంటి దార్శనికులు, వైతాళికులు,మహా నాయకులు ఎప్పుడో వందల ఏళ్లకు ఒకసారి పుడుతారని, ఉద్యమాన్ని శాంతియుతంగా ముందుకు నడిపి అనితర సాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టారన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్ లో సోమవారం జరిగిన వేడుకలలో ఎంపీ రవిచంద్ర పాల్గొని ప్రసంగించారు.కేసీఆర్ రాష్ట్రానికి పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రైతు బంధు,మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ వంటి వినూత్న పథకాలు ప్రవేశపెట్టి దేశం గర్వించే విధంగా గొప్పగా అభివృద్ధి చేశారని వివరించారు.కేసీఆర్ ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మిషన్ భగీరథ పథకాన్ని "హర్ ఘర్ జల్" పేరుతో కాపీ కొట్టిందని పేర్కొన్నారు.అదేవిధంగా రైతుబంధు, బీమా పథకాలను పేర్లు మార్చి పలు రాష్ట్రాలు ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు లక్షల సంఖ్యలో తరలి రావడంతో అధికార పక్షం హడలెత్తిపోయిందని, అమెరికాలోని డల్లాస్ పార్టీ వేడుకలు జరుగుతుండడం ఆనందదాయకమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ హయాంలో మన హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెంది డల్లాస్ నగరాన్ని మరిపించేలా రూపుదాల్చిందన్నారు.బీసీ బిడ్డనైన తనను కేసీఆర్ రాజ్యసభకు రెండు సార్లు పంపడం గర్వకారణంగా ఉందని,ఇది బీఆర్ఎస్, కేసీఆర్ గారితో




మాత్రమే సాధ్యమయిం దన్నారు. ఇందుకుగాను బీసీలందరం కేసీఆర్‌కు కొండంత అండగా ఉందామని ఎంపీ వద్దిరాజు అన్నారు. మనమందరం మరింత కష్టపడి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి తిరిగి తీసుకొద్దామని పార్టీ శ్రేణులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.

# జాతీయ జెండా ఆవిష్కరించిన వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిఆలయ ఈవో కార్యాలయంపై ఈవో వినోద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎస్పీఎఫ్ ఏ.ఎస్ఐ మహేందర్ మరియు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో ఆలయ అధికారులు ఏఈఓ సూపర్డెంట్లు ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బిజెపి పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో



ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగినాయి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కల నెరవేరిన రోజు తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాలాపన గావించి సంబరాలు జరుపుకోవడం జరిగింది ఇచ్చట బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ వేములవాడ పట్టణ శాఖ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం:



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామ శివారు ప్రాంతంలో సుమారు వందల సంవత్సరాల ఘన చరిత్ర ఉన్న శ్రీ రాజరాజేశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈరోజుతో ముగియడం జరిగింది. చివరి రోజు కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో భాగంగా యజ్ఞం, ధ్వజస్తంభన ప్రతిష్టాపన చేయడం జరిగింది. గత మూడు రోజులుగా భక్తులు రాష్ట్ర వ్యాప్తంగా రావడం భక్తులు మరో వేములవాడగా మారుతుందని తెలియజేయడం జరిగింది.

# దేవాదాయ ధర్మదాయ కమీషనర్ వెంకట రావు ను కలిసిన ఆలయ ఉద్యోగుల యూనియన్ సభ్యులు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి మరియు గోశాల కు సంబంధించిన పలు అంశాల విషయం లో వేములవాడ కు విచ్చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఎస్. వెంకటరావు ని రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి పి. వంశీ మోహన్ ఆధ్వర్యం లో ఉద్యోగుల యూనియన్ సభ్యులు శాలువా తో సత్కరించి యూనియన్ తరపున ప్రస్తుతం ఆలయంలో ఉన్న స్థితి గతులు పని భారం దృష్ట్యా తీసుకోవాల్సిన పలు అంశాల పై సమగ్ర నివేదిక తయారు చేసి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ.. బిఆర్ఎస్ పార్టీ





## తెలంగాణ చౌక్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన చల్మెడ

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలుతెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ అని ఆనాడు కెసిఆర్ కొట్లాడి తీసుకువచ్చిన స్వరాష్ట్రంలో వారి పదేళ్ల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ఆనాటి రోజులు మళ్ళీ రావాలని కోరుకుంటూ జూన్ 2 సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను తెలంగాణ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదాత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు కేసీఆర్ స్వరాష్ట్రం వస్తేనే మన బ్రతుకులు ఉంటాయని వారు భావించి 2001 లో పార్టీ స్థాపించి సుదీర్ఘకాలంగా 13 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ గారు తీసుకవచ్చారన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకుంటామన్నారు. కెసిఆర్ గారి పదేళ్ల పాలన తర్వాత అబద్దాల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి వారిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ప్రజలు మేము మోసపోయామని మళ్లీ ఎన్నికలు వస్తే తెలంగాణ తీసుకువచ్చిన కేసీఆర్ గారిని ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, మాజీ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్ సిరిగిరి చందు నాయకులు నీలం శేఖర్ వెంగళ శ్రీకాంత్ గౌడ్ ఈర్లపల్లి రాజు అంజద్ పాషా చేపూరి రవీందర్ మాడిశెట్టి కృపాల్ వెంకట్ రెడ్డి వాసాల శ్రీనివాస్ మల్లేశం మండల అధ్యక్షులు గోస్కుల రవి నాయకులు మ్యాకల రవి ఆర్ సి రావు, గడ్డం హనుమాన్లు నాయకులు సుంకపాక రాజు, సత్యం పోతూ అనిల్ కుమార్ సందీప్ మధు దేవరాజు హరీష్, రాకేష్ దిలీప్ సాయి ఫెరోజ్ అసద్ ఉమర్ రఫీ మాజీ సర్పంచులు సుమన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు అభిమానులు తదితరులు ఉన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణ పై త్వరలో పవర్ పాయింట్ ప్రదర్శన





**రూ.76 కోట్ల పనులకు త్వరలో టెండర్లు**

**భీమేశ్వరాలయంలో దర్శనాలకు ఏర్పాటు**

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**రాజన్న ఆలయాన్ని మూసివేయడం లేదు**

**అత్యాధునిక వసతులతో 50 ఎకరాల్లో నూతన గోశాల**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**ఆలయ విస్తరణ తదితర అంశాలను దేవాదాయ శాఖ నూతన కమిషనర్ వెంకట్రావుకు వివరించిన ఆలయ అధికారులు**

**తిప్పాపూర్ లోని గోశాలను సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్, కలెక్టర్**

**హాజరైన వీటీడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల పై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వేములవాడ పట్టణ వాసులు, భక్తులు, ప్రజలందరికీ అవగాహన కల్పించనున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, భీమేశ్వరాలయంలో ఏర్పాట్లపై ఆలయ గెస్ట్ హౌస్ లో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు వీటీడీఏ వైస్ చైర్మన్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు రాజన్న ఆలయ విస్తరణపై భక్తులు వేములవాడ వాసులు, ప్రముఖులు, పండితులు అందరికీ త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు విప్ తెలిపారు. రూ. 76 కోట్లతో ఆలయ విస్తరణ పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వివరించారు. రాజన్న ఆలయాన్ని మూసివేయమని స్పష్టం చేశారు. దీనిపై ఎలాంటి అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. స్వామి వారికి నిత్య పూజలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆలయంలో పనులు చేపట్టనున్న దృష్ట్యా భక్తులకు భీమేశ్వరాలయంలో దర్శనానికి ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. భీమేశ్వరాలయంలో నిత్య కల్యాణం షెడ్లు, భక్తుల దర్శనం క్యూలైన్లు, కోడెమొక్కుల క్యూ లైన్లు, ఆలయ ఆవరణలో షెడ్లు తదితరుల మౌలిక వసతులు వంటి మొత్తం 8 పలు అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు. విశాలమైన స్థలం, ఆధునిక సౌకర్యాలతో గోశాలలు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించగా, స్థానికంగా స్థలం గుర్తించాలని చర్చించారు. రాజన్న ఆలయ సమీపంలో కిలోమీటర్ పరిధిలో పెద్ద పెద్ద భవనాలు నిర్మించవద్దని గతంలో జారీ చేసిన జీవో ను 100 మీటర్లకు కుదించాలని చర్చించి సదరు జి ఓ సవరణ ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని పేర్కొన్నారు.

**కోడెల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

రాజన్న ఆలయానికి సంబంధించిన గోశాల లోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా గోశాల ఆవరణ కోడెలను కలెక్టర్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కోడలకు పచ్చి గడ్డి ఇవ్వాలని నాణ్యమైన దాన పెట్టాలని క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించి కావాల్సిన మందులు అందజేయాలని ఆదేశించారు సమావేశంలో స్థపతి వల్లి నాయగన్ ఈఓ వినోద్, ఈఈ రాజేశ్ డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసిన ఎల్లారెడ్డి పోలీసులు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



సోమవారం ఉదయం 6 గంటలకు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ సమీపంలోని శివానగర్ గ్రామ శివారులో ఎరుకల సాయిలు చాపల దుకాణం పక్కన నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఎల్లారెడ్డి ఎస్ఐ గారు తమ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి 5,400/- రూపాయలు, 3 టీవీఎస్ ఎక్సెల్ బండ్లు మరియు 4 ఫోన్లను స్వాధీన పరచుకొని వారిని అరెస్టు చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపినారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత:

## ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ కుమార్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

రాత్రి 10.00 గంటల తర్వాత ఎల్లారెడ్డి ఎస్ఐ బి మహేష్ తన సిబ్బందితో కలిసి రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా తెల్లవారుజామున సమయం 3.00 గంటలకు మల్లయ్య పల్లి గ్రామ శివారులో ఒక టాటా ఏస్ వాహనం అనుమానాస్పదంగా కనిపించింది. అట్టి టాటా ఏస్ వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహించగా అందులో 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం తీసుకెళ్తున్నట్లుగా బయటపడింది. అట్టి వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపినారు.

# సీనియర్ పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు :పాత్రికేయులు.

నీలగిరి వార్త ఎల్లారెడ్డి



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో వై ల్ ర్ 9 యజమాన్యం రామప్ప వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా వైఎల్ఆర్ 9 సంస్థ మరో సభ్యులు కుశల కంటి మహేష్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ మొత్తం మాల ప్రశాంత్ గౌడ్, సీనియర్ పాత్రికేయులు సోమయాజుల రాజు, సీనియర్ పాత్రికేయులు ఉక్కాలకరు రాజేంద్రనాథ్, శివ కుమార్ గుప్తా, కౌన్సిలర్ గాజేతిరుపతి, పృథ్వీరాజ్, రాచర్ల సంతోష్ కుమార్, మాజీ ఎంపిటిసి సంతోష్ కుమార్,పలువురు పాత్రికేయులు యువ నాయకులు పాల్గొనడం జరిగింది. పాల్గొన్న వారికి పేరుపేరునా రామప్ప, మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

# నిజంసాగర్ బ్యాక్ వాటర్ లో మునిగి గల్లంతయిన విద్యార్థులు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలానికి చెందిన ముగ్గురు యువకులు నిజంసాగర్ బ్యాక్ వాటర్ లో నీటి మునిగి గల్లంతయ్యారు. ఒకరు మధుకర్ గౌడ్, హర్ష, నవీన్ గా గుర్తించడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

## జాతీయ జెండా ఆవిష్కరణ

రాజంపేట జూన్ 2 (నీలగిరి వార్త)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ఎమ్మార్వో జానకి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తల్లి కి నివాళులు అర్పించారు.మండల కేంద్రంలోని వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘురాం, మండల వ్యవసాయ అధికారి శృతి, ఎస్ఐ పుష్పరాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దివ్య, రాజంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం పంచాయతి కార్యదర్శి అశోక్ కుమార్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ నల్లవెల్లి అశోక్, హాజరయ్యారు.అలాగే, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బెసచంద్ర, భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గుర్రాల రాము, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు చింతల స్వామి జాతీయ జెండాను ఎగరవేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



## శ్రీ భీమేశ్వర ఆలయాన్ని సందర్శించిన



## దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్ వెంకట్ రావు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోరకు భీమేశ్వర ఆలయంలో భక్తులకు నిత్య పూజలు కోడె మొక్కుల చెల్లింపు లు మరియు ఇతర స్వామి వారికి కైంకర్యాలు చెల్లించుకోవడం కొరకు భక్తుల సౌకర్యాలు ఏర్పాటు పనులను ఆలయ ఈఓ కె వినోద్ తో కలసి పరిశీలించారు.వారి వెంట ఈ ఈ రాజేష్ డి ఈ లు రఘునందన్ మైపాల్ రెడ్డి ఏఈఓ జి అశోక్ అనుబంధాలయ పర్యవేక్షకులు వి వెంకట ప్రసాద్ ఆలయ సిబ్బంది ఉన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..!

పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ : నిలగిరి వార్త : జూన్ 2 :



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తి మండల కేంద్రంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల త్యాగాలు, ఆత్మబలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంది. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది, అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జాతీయ గీతం ఆలపించబడింది, అనంతరం నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధన పట్ల తమ గౌరవాన్ని, శ్రద్ధను వ్యక్తపరిచారు.తెలంగాణ ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన పోరాట యోధులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమం భావోద్వేగపూరితంగా, అత్యంత గౌరవంతో సాగింది.ఈ సందర్భంగా గ్రామస్తులకు మిఠాయిలు పంపిణీ చేసి పలు సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

## అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..!!

పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ : నిలగిరి వార్త : జూన్ 2 :



రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర 12వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈ సందర్భంగా రామ గుండం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈదునూరి హరిప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్వపరిపాలన కొనసాగుతుంది అంటే దానికి మూల కారణం కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ అని అన్నారు ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అంతరించిపోతుందని తెలిసికూడా తెలంగాణ ప్రజల చిరకాల కోరిక అయినటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియగాంధీ తెలంగాణ ప్రజలకు ఎల్లవేళలా కన్నతల్లి అని కొనియాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యములో నిజమైన ప్రజాపాలన కొనసాగుతుందని రామగుండం నియోజకవర్గం లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముందుచూపుతో ప్రజలకు బంగారు భవిష్యత్తు చూపాలని నిరంతరం శ్రమిస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ స్కిల్ డెవలప్మెంట్ హబ్, రైతుల కోసం బండల వాగు ప్రాజెక్ట్, నర్సింగ్ కళాశాల, సింగరేణి కార్మికుల కోసం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మెరుగైన సేవలు కోసం, రామగుండం లో 800. వందల మెగావాట్ల విద్యుత్ కేంద్రం నిర్మాణం కోసం ఈ విధంగా శాశ్వత అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ఐటి శాఖ మాత్యులు గౌరవ శ్రీధర్ బాబు నాయకత్వంలో ముందుకు సాగుతున్నారు నిజంగా రామగుండం ప్రజలు చిత్తశుద్ధి పట్టుదల శ్రమించే గుణమున్న నాయకున్ని ఎన్నుకున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో 1,20,21,22: డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### అదిలాబాద్ లో ముఖ్యఅతిథిగా హాజరైన షబ్బీర్ అలీ....

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకావిష్కరణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ పాల్గొన్న రు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా గారు, ఎస్పీ అఖిల్ మహాజన్ గారు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రొండి రాజు ఉపాధ్యక్షుడు కనికర ప్రాకేష్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. వేములవాడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కనికరపు రాకేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు మార్కెట్ అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొని వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## ప్రత్యేక రాష్ట్ర అమరుల ఆశయ సాధనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం...!!!

### కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్

పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ : నిలగిరి వార్త : జూన్ 2 :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపెల్లి జిల్లా అంతర్గా మండలం పెద్దపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు పోతుందని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు దొరల గడిలా పాలన చూసామని ఇప్పుడు ప్రజాపాలన కొనసాగుతుందని అమరవీరులు ఏ ఆకాంక్ష కోసం వారి ప్రాణాలు త్యాగం చేశారో వారి ఆకాంక్ష వారి ఆశయాలు సాధించేవరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు కుమార్ గౌడ్ కిసాన్ సెల్ అధ్యక్షులు పల్లె రవీందర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓరేటి మహేష్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమనవేని కోటి గుజ్జుల సుధాకర్ రెడ్డి,నాడెం అంజన్న, ఉప్పుల అశోక్ బీరెల్లి ప్రశాంత్ బుష్పాక సాగర్ ఉప్పుల వెంకటేష్ పెండ్యాల వెంకటేష్ వేల్పుల కుమార్ తమానవేణి మల్లయ్య, మేరుగు భూమయ్య, పైడిపెల్లి నందన్న, లేశెట్టి మల్లయ్య, గోలి సత్తయ్య,తమ్మన్నావేణి గంగయ్య, ఉప్పులేటి బానేష్, తమన్నావేణి పోచయ్య,మాదాసు రాజయ్య, బోయపోతు మల్లేష్, తమానవేణి మల్లేష్, తమ్మన్నావేణి రాజేష్,కోలా బాపు, పెండ్యాల సతీష్, మెరుగు సతీష్, ఎశీస్త్రుఅఱ తిరుపతి, మెరుగు నర్సయ్య, వడ్లకొండ శ్రీనివాస్, అగ్గిలా మల్లేష్, తమానవేణిరవి, తమానవేణి రాజు కుమార్, బోట్లకుంట లచ్చుమల్లు,రాజు గౌడ్ , మానేంపెల్లి రమేష్, ఆడెపు కుమార్, ఆడెపు సంతోష్, మగ్గిడి అనిల్,మణిక మహేష్,అగ్గిలా రవి, బోట్లగుంట సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



### నాలుగున్నర కోట్ల ప్రజల కల నెరవేరిన రోజు జూన్ 2

### బిఆర్ఎస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్

పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ : నిలగిరి వార్త : జూన్ 02 :

బీఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు, రామగుండం అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 60 ఏండ్ల కల సాకారం అయిన రోజు నాలుగున్నర కోట్ల ప్రజల నిరీక్షణ ఫలించిన రోజు పరాయి పాలన నుంచి స్వపరిపాలన వైపు అడుగుడిన రోజు కేసీఆర్ సచ్చుడు తెలంగాణ వచ్చుడో అని నినాదంతో 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం మళ్లీ అడుగుపెడితే తెలంగాణ గడ్డపైనే అడుగు పెడతా అని ఆ శపథాన్ని కేసీఆర్ సాధించిన రోజు స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజు ప్రత్యేక జూన్ 02 తెలంగాణ రాష్ట్రం అవతరించిన రోజు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్,డాక్టర్ ముస్తఫా,మద్దికుంట శంకర్,శివరాత్రి గంగాధర్,బదావత్ సారయ్య నాయక్ ,మాడిశెట్టి రవి,దారంగుల కుమార్,మద్ది అన్వేష్,ఆసాది వేణుగోపాల్,ఎండి అథారుద్దీన్,కత్తెరమళ్ళ నర్సింగ్,డాక్టర్ లక్ష్మీరాజం,షేక్ ఇంతియాజ్,ఎం డి రఫీఒద్దీన్, మాచర్ల నరేష్,ఎండి నయీమ్, ఇందారం మల్లేష్, లక్ష్మణ్,కాగితాల సాయికృష్ణ,పుల్లకోల్ల ప్రశాంత్,మేడి రవి,గసికంటి మల్లేష్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులు

### నేటి నుండి జూన్ 6 వరకు నిర్వహణ

రాజంపేట జూన్ 2 (నీలగిరి వార్త)

రాజంపేట మండల కేంద్రంతో పాటు రాజంపేట, ఆర్గొండ, గుండారం, పొందుర్తి, కొండాపూర్, తలమడ్ల, పెద్దయిపల్లి, సిద్దాపూర్ రెవెన్యూ గ్రామాల్లో జూన్ 3 నుండి 6, 2025 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడనున్నట్లు రాజంపేట తహసీల్దార్ జానకి సోమవారం తెలిపారు.ఈ సదస్సులు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా జరుగుతాయని, భూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు సమర్థవంతంగా ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రజలు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి పాత పాస్ బుక్, ఆధార్ కార్డు, రిజిస్టర్ డాక్యుమెంట్ వంటి అవసరమైన డాక్యుమెంట్లతో దరఖాస్తులు సమర్పించవచ్చని తహసీల్దార్ పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలని ప్రజలకు ఆమె సూచించారు. మరిన్ని వివరాల కోసం రాజంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘటన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



### సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

రాజంపేట జూన్ 2 (నీలగిరి వార్త)

రాజంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదవ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరుల స్మృతిని ఉటంకించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఎలకంటి కవితకు రూ. 22,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును యాదవ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోంది. రాష్ట్రాన్ని సాధించేందుకు వేలాది మంది పోరాడిన త్యాగాలను మర్చిపోవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జూకంటి సుధాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు బెస్త చంద్రం, సీనియర్ నాయకులు కె. వీరన్న, ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షులు జమీల్, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు అందాల సురేష్, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్, మైనారిటీ నాయకులు షాదుల్, సొసైటీ డైరెక్టర్ సాయి బాబా, శ్రీరామ్ సురేష్, ఇందిరమ్మ ఇండ్ల డైరెక్టర్ దొబ్బల దుర్గం, గ్రామ ఉపాధ్యక్షులు బోయిని నర్సింలు, మైనారిటీ అధ్యక్షులు ముస్తాక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ రాజంపేటలో ఇంటర్ కోర్సులకు శ్రీకారం

### ఫార్మా, గార్మెంట్ టెక్నాలజీ కోర్సులు ప్రారంభం

రాజంపేట జూన్ 2 (నీలగిరి వార్త)




రాజంపేట మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) 202526 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ స్థాయికి అప్గ్రేడ్ అయినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి తెలిపారు. ఈ నూతనోత్సాహంతో ఈ ఏడాది నుంచే రెండు వొకేషనల్ కోర్సులను ప్రవేశపెట్టనున్నారు. వివరాల్లోకి వెళితే, ఫార్మా టెక్నాలజీ మరియు ఆర్టిఫీషియల్ గార్మెంట్ టెక్నాలజీ అనే రెండు కోర్సులను ప్రారంభించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఒక్కో కోర్సుకు 40 సీట్ల చొప్పున, మొత్తం 80 సీట్లకు ఈ ఏడాది అడ్మిషన్లు కల్పించనున్నట్లు చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థినులు, తల్లిదండ్రులో లేని బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 12వ తేదీ లోపు కేజీబీవీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆరవ తరగతి అడ్మిషన్లు పూర్తయ్యాయని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,విద్యార్థినులకు నాణ్యమైన విద్యతోపాటు స్వావలంబన సాధించేందుకు ఉపాధి అవకాశాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యం అని శ్రీవాణి తెలిపారు.

## అంగన్వాడి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని చేపట్టాలి

### జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మీరాజాం

### చెక్కపల్లి అంగన్వాడి సెక్టార్ మీటింగ్ కు హాజరు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిది



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రాజెక్టు పరిధిలోని చెక్కపల్లి మరియు వేములవాడ అర్బన్ పరిధిలో సెక్టార్ పరిధిలో జరుగుతున్న అంగన్వాడీ టీచర్ల నెలవారి సమీక్షా సమావేశానికి హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ అంగన్వాడి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పిల్లల్ని అంగన్వాడి పాఠశాలలో చేర్పించే విధంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు సూపర్వైజర్లు సిడిపిఓ కృషి చేయాలని సూచించారు అలాగే ప్రతి గ్రామంలో సర్వే చేయడం అలాగే బడి బయట ఉన్న బడిడు పిల్లల్ని గుర్తించడం వారిని తిరిగి పాఠశాలలో చేర్పించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు... అలాగే పిల్లలలో శారీరకపరమైన మానసికపరమైన ఎదుగుదల లోపాలు ఏవైనా ఏర్పడినప్పుడు వాటిని గుర్తించడం వాటిని సవరించడం కోసం ఎర్లీ డిటెక్షన్ సంబంధించిన ప్రశ్నలని విద్యార్థులతో పరిశీలించాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో మహిళ సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లల్ని గుర్తించకపోతే వారికి చైల్ మ్యారేజ్ చేసే అవకాశాలు ఉంటాయి కాబట్టి వారిని తప్పనిసరిగా గుర్తించి ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో వారికి అడ్మిషన్లు కల్పించాలని సూచించారు. వారి వివరాలు ఒకవేళ ఉన్నట్లయితే కార్యాలయానికి పంపిస్తే ఇట్టి విషయంలో సహకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నిర్మల అంజమ్మ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

## రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాష్ట్ర దేవాలయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు ఐఏఎస్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాష్ట్ర దేవాలయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు ఐఏఎస్ దేవాదాయ శాఖ కమీషనర్ కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కు చెల్లించుకున్నారు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణ కుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారి కళ్యాణ మండపములో ఆలయ అర్చకులు కమిషనర్ దంపతులకు వేదోక్త ఆశీర్వాదం అందించగా అనంతరం ఈవో కే.వినోద్ రెడ్డి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు వారి వెంట ఆలయ ఏఈఓ సూపర్డెంట్లు పిఆర్ఓ ఆలయ సిబ్బంది ఉన్నారు.



# కామారెడ్డిలో ఘనంగా 11వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు...

**తెలంగాణ కోసం అమరులైన వారి కుటుంబాలకు సంతకం వ్యక్తం చేశారు...**

**తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కి కృతజ్ఞతలు తెలిపారు..**

**ముఖ్య అతిథి గా సందేశం . పటేల్ రమేష్ రెడ్డి , చైర్మన్ తెలంగాణా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్**



నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి రాజ్.... కామారెడ్డి జిల్లా

తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, అనధికారులకు, పత్రికా విలేఖరులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి నా హృదయ పూర్వక నమస్కారాలు.

రాష్ట్ర సాధన కోసం సాగిన మహోద్యమంలో పాలు పంచుకున్న వారందరికి శుభాభినందనలు. ఈ సందర్భంగా ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమర వీరులందరికి ఘన నివాళులు అర్పిస్తున్నాను.

తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు ఈ రోజు మనం ఉత్సాహ పూరిత వాతావరణంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది.

తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు.

తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు:- తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది.తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జి పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది.ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుంది.

## ఆడబిడ్డలకు అండదండలు

ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం, 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారు. శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించింది. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించాం. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగింది.

## రైతులకు రుణ విముక్తి

దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణవిముక్తులను చేయడం జరిగింది. 20,617 కోట్ల రూపాయల రుణ మాఫీ చేశాం. రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతోంది.గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారు.అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నాం.సన్న ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నాం.భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం జరుగుతోంది.

## నిరుపేదలకు సన్నబియ్యం

పేదల ఆకలి తీర్చటంతో పాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం పథకాలను అమలుచేస్తున్నాం.

## ఎస్సీవర్గీకరణతో సామాజిక న్యాయం

సంక్షేమంతోపాటు సామాజిక న్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోంది. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ.

పారదర్శకంగా కులగణన నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## యువతకు ఉపాధి, ఉద్యోగాలు

ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలు. వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నాం.

## రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాం.

తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వి ద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టాం 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం.58 పాఠశాలల నిర్మాణం చేపట్టాం. ాఠశాలల అభివృద్ధికి విద్యాకమీషన్ ఏర్పాటుచేశాం.

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం

రాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం.రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం లక్ష్యం.రాష్ట్రంలో ఇప్పటికే గృహ నిర్మాణాల ప్రారంభం. నిర్మాణ దశలను బట్టి లబ్దిదారుల ఖాతాలలో నగదు జమ.చెంచులకు ఇందిరమ్మ ఇళ్ళు గిరిజన ప్రాంతాలలోని చెంచులకు 10 వేల గృహాలు కేటాయింపు. గిరిజనుల భూములకు సాగునీరు, విద్యుత్ సదుపాయానికి ఇందిర సౌర గిరి జల వికాసం కార్యక్రమం ప్రారంభంహైదరాబాద్ కు అంతర్జాతీయ హంగులు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. మెట్రో విస్తరణకు శ్రీకారం చుట్టాం. జీ.హెచ్.ఎం.సి లో కంటోన్మెంట్ విలీనం చేయాలన్న ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాం. ఫ్యూచర్ సిటీ పేరుతో 30 వేల ఎకరాలలో సరికొత్త నగర నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అభివృద్ధి ప్రణాళికలో రాష్ట్రాన్ని మూడు జోన్లుగా వర్గీకరించాం. అవుటర్ రింగ్ రోడ్డు లోపల నగరాన్ని కోర్ అర్బన్ తెలంగాణగా, ఔటర్ రింగ్ రోడ్డు- ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణగా, రీజినల్ రింగ్ రోడ్డు ఆవల ప్రాంతాన్ని రూరల్ తెలంగాణగా నిర్ణయించాం. వరంగల్ విమానాశ్రయాన్ని సాధించాం.

## విశ్వ వేదికపై తెలంగాణ

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించాం. అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి బారీగా పెట్టుబడులు సాధించాం. హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు నిర్వహించాం. గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించాం.

## కామారెడ్డి జిల్లాలో వివిధ రంగాలలో సాధించిన ప్రగతి:

ఇందిరా మహిళా శక్తి:- గ్రామీణ ప్రాంతాలలో 12 వేల 905 యూనిట్లను 169 కోట్ల 29 లక్షల రూపాయల పెట్టుబడితో మరియు పట్టణ ప్రాంతాలలో 149 యూనిట్లు 5 కోట్ల 76 లక్షల రూపాయల పెట్టుబడితో వివిధ రకములైనటువంటి వ్యాపార సంస్థలను ప్రారంభించడం జరిగింది.రైతులు:- ప్రస్తుత యాసంగిలో 3 లక్షల 72 వేల 965 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని 446 కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసి 800 కోట్ల రూపాయలను 71 వేల 745 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగింది.జిల్లాలో మొత్తం 446 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా అందులో ×ఖా క్రింద, గతంలో 27 కేంద్రాల ద్వారా వరి కొనుగోలు చేపట్టడం జరిగేది కానీ ప్రస్తుత యాసంగి సీజన్ నుండి అట్టి కేంద్రాలను 183 కు పెంచడం జరిగింది. అంటే ×ఖా క్రింద వరి ధాన్యం సేకరణ కేంద్రాలు 6 శాతం నుండి 41 శాతముకు పెంచడం జరిగింది. దీని వలన మహిళా సంఘాలకు 3 కోట్ల 20 లక్షల రూపాయల లబ్ది చేకూరింది.జిల్లాలో 1 లక్ష 79 వేల 970 మెట్రిక్ టన్నుల సన్న రకం వడ్లను 27 వేల 795 మంది రైతుల నుండి కొనుగోలు చేయటమైనది. వీటికి సంబంధించి 83 కోట్ల రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుంది.

రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించుటకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున 4 రైతు వేదికలలో దృశ్య శ్రవణ సౌఖర్యాన్ని కల్పించి 53 శిక్షణ కార్యక్రమములు నిర్వహించడం జరిగింది.జిల్లాలో 480 ఎకరాలలో పంటలు నష్ట పోగా, 493 మంది రైతులకు ఎకరాకు 10 వేల రూపాయల చొప్పున వారి ఖాతాలలో 48 లక్షల రూపాయలను జమ చేయడం జరిగింది.

రైతు ఋణ మాఫీ:- కామారెడ్డి జిల్లాలో 1 లక్ష 1 వేయి 535 మంది రైతులకు 733 కోట్ల 22 లక్షల రూపాయలను ఋణ మాఫీ చేయడం జరిగింది.రైతు బీమా:- జిల్లాలో 1 లక్ష 96 వేల 554 మంది రైతులు బీమాకు అర్హత కలిగి ఉన్నారు. ఈ సంవత్సరంలో మరణించిన 1 వేయి 72 మంది రైతులకు గాను 693 మంది రైతుల నామినీల ఖాతాలలో 34 కోట్ల 65 లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది.రైతు భరోసా:- రైతు భరోసా సహాయాన్ని సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచడం జరిగింది. ప్రస్తుత యాసంగిలో 2 లక్షల 70 వేల రైతుల ఖాతాలలో 216 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది.

భూ భారతి:- 2020లో వచ్చిన ధరణి చట్టంలోని లోపాలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక సంస్కరణగా భూ భారతి =ూ= - 2025 చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం నేటి నుండి అమలులోకి వచ్చింది. ఈ చట్టంలోని నిబంధనలు పారదర్శకంగా, సమగ్రంగా భూ వివాదాలకు తావులేకుండా, భూ యజమానుల హక్కులు పూర్తిగా పరిరక్షించడానికి రూపొందించబడ్డాయి. డిజిటల్ మ్యాపింగ్ వ్యవస్థ ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం ద్వారా, భూ భారతి లావాదేవీలను సులభతరం చేసి, సక్రమమైన భూ రికార్డు వ్యవస్థను ఏర్పరచడానికి దోహదం చేస్తుంది. జిల్లాలోని లింగంపేట మండలంను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసి 23 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఇట్టి రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి భూ సంబంధమైన సమస్యల పరిష్కార నిమిత్తము 4 వేల 225 ధరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఇట్టి ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అన్ని ధరఖాస్తులను పరిష్కరించి, లింగంపేట మండలమును భూ వివాద రహిత మండలముగా చేయటం జరిగింది.

ఇందిరమ్మ ఇండ్లు:- జిల్లాలో 11 వేల 153 ఇండ్లు మంజూరు కాగా, 2 వేల 894 ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం జరిగింది. అందులో 144 ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి చేయడం జరుగగా, ఇట్టి లబ్దిదారులకు ఇప్పటి వరకు 1 కోటి 9 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది.

అమృత్ 2.0:- జిల్లాలోని 3 పురపాలక సంఘములలో అమృత్ 2.0 పథకము క్రింద 180 కోట్ల రూపాయలతో చేపట్టబడిన నీటి సరఫరా పనులు పురోగతిలో కలవు

పౌర సరఫరా:-

జిల్లాలో ప్రస్తుతం ఉన్న 2 లక్షల 56 వేల 732 రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ మాసంలో 5 వేల 571 మెట్రిక్ టన్నులు మరియు మే మాసంలో 5 వేల 787 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయటం జరిగింది. జూన్, జూలై మరియు ఆగష్టు మాసాలకు గాను 17 వేల 711 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయటం ప్రస్తుతం జరుగుచున్నది.

500/-రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా పథకం కింద కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 50 వేల 131 మంది వినియోగదారులకు 5 లక్షల 58 వేల 981 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 16 కోట్ల 5 లక్షల రూపాయల సబ్సిడీ అందించింది.

తెలంగాణ అవతరించిన నాటి నుండి ఎంతో మంది పేదలు నూతన రేషన్ కార్డుల కొరకు ఎదురు చూసినారు. అర్హులైన వారందరికి నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని మరియు అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. జిల్లాలో 3 వేల 889 కొత్త కార్డులను మంజూరు చేయడం జరిగింది. దీని వలన 12 వేల 194 మంది లబ్ది పొందగలరు. అదేవిధంగా 45 వేల 344 మంది కుటుంబ సభ్యులను వారికి సంబంధించిన రేషన్ కార్డులలో జత చేయడం జరిగింది. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియయాసంగిలో పండిన జొన్నల కోసం 24 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 30 వేల 202 మెట్రిక్ టన్నుల జొన్నలను రైతుల నుండి కొనుగోలు చేసి, 102 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగింది. అదే విధంగా 653 మెట్రిక్ టన్నుల పొద్దు తిరుగుడును కొనుగోలు చేసి 5 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించడం జరిగింది.

జిల్లాలో గత ఖరీఫ్ సీజన్ లో ఒక లక్ష క్వింటల్లా ప్రత్తిని 5 వేల 67 మంది రైతుల నుండి కొనుగోలు చేసి 74 కోట్ల 72 లక్షల రూపాయలను రైతులకు చెల్లించడం జరిగింది.

చేయూత పథకము:- మన కామారెడ్డి జిల్లాలో అన్ని రకాల పింఛనులు కలిపి 1 లక్ష 62 వేల మంది పింఛను లబ్దిదారులకు ప్రతి నెల 36 కోట్ల 22 లక్షల రూపాయలు పంపిణీ చేయడము జరుగుచున్నది.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం:- కామారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు 4 కోట్ల 21 లక్షల 96 వేల 0టికెట్ల ద్వారా మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా జిల్లాలోని మహిళలకు 137 కోట్ల రూపాయల లబ్ధిచేకూరింది.

గృహ జ్యోతి:- ఈ పథకం క్రింద కామారెడ్డి జిల్లాలోని 1 లక్ష 57 వేల 656 మంది వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ని అందించడం జరుగుతుంది. ఇందు కోసం ప్రభుత్వం 5 కోట్ల 68 లక్షల రూపాయలను ప్రతి నెల చెల్లించడం జరుగుచున్నది.

ఆరోగ్యం మరియురాజీవ్ ఆరోగ్య శ్రీ:- జిల్లాలో గత ఏడాది కాలంలో 17 వేల 611 మంది నిరుపేదలకు శస్త్ర చికిత్సలు మరియు చికిత్స గురించి 42 కోట్ల రూపాయలు ఖర్చు చేయటం జరిగినది.

విద్య:- జిల్లాలో జుక్కల్ మరియు ఎల్లారెడ్డి నియోజకవర్గంలలో 200 కోట్ల రూపాయల చొప్పున యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణం కొరకు పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగింది. 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5 లక్షల 30 వేల ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ మరియు ఏకరూప దుస్తులను 82 వేల 295 మంది విద్యార్థులకు అందించడం జరుగుతుంది.

డైట్ మరియు కాస్మోటిక్ చార్జిల పెంపు:- ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు సహాయం చేయడానికి డైట్ ఛార్జిలు 40 శాతం, కాస్మటిక్ చార్జీలను 200 శాతం పెంచుతూ, మెనూ చార్జీలను ఘననీయంగా పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారము అందించడం జరుగుచున్నది. ఈ చార్జీల పెంపు వలన జిల్లాలోని వివిధ సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, కళాశాలలలోని 7 వేల 63 మంది విద్యార్థులకు లబ్ది కలుగుతుంది. వీటి నిర్వహణ గురించి 59 కోట్ల 99 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

పోలీసు శాఖ మన జిల్లాను నేర రహిత సమాజముగ మార్చడానికి పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలతో పాటు మనందరి సహాయ సహకారాలు కూడా తోడు కావాలని ఈ సందర్భముగా కోరుకుంటున్నాను.

జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పత్రికా విలేకరులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి నా హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు మీరందరు సహకరిస్తారని ఆశిస్తున్నాను. మరొకసారి జిల్లా ప్రజలందరికి రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..!

పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ : నిలగిరి వార్త : జూన్ 2 :

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తి మండల కేంద్రంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల త్యాగాలు, ఆత్మబలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంది. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది, అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జాతీయ గీతం ఆలపించబడింది, అనంతరం నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధన పట్ల తమ గౌరవాన్ని, శ్రద్ధను వ్యక్తపరిచారు.తెలంగాణ ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన పోరాట యోధులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమం భావోద్వేగపూరితంగా, అత్యంత గౌరవంతో సాగింది.ఈ సందర్భంగా గ్రామస్తులకు మిఠాయిలు పంపిణీ చేసి పలు సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.



# తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం..!!





**తెలంగాణ సాధనలో ప్రజల పాత్ర అపూర్వం..**

**తెలంగాణ కోసం అమరులైన ఉద్యమకారులకు ఘన నివాళి**

**అంతర్గాం తాసిల్దార్ రవీందర్ పటేల్**

పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ : నిలగిరి వార్త : జూన్ 2 :

అంతర్గాం మండలం తాసిల్దార్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించిన అంతర్గాం తాసిల్దార్ రవీందర్ పటేల్. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి జాతీయగీతం ఆలపించి, అనంతరం మిఠాయి పంపిణీ చేసి. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ముందుగా అంతర్గాం మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ఉద్యోగులకు, విలేకరులకు, శుభాకాంక్షలు తెలియజేశారు, ముఖ్యంగా తెలంగాణ సాధించటంలో ఉద్యోగులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా విలేకరుల పాత్ర చాలా ముఖ్యమైనది అన్నారు,గత ఉమ్మడి పాలనలో మన తెలంగాణ ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నాం అది భరించలేని పరిస్థితుల్లో మన తెలంగాణ మనకు కావాలని ఎన్నో ఉద్యమాలు చేశాం, అందులో భాగంగా ఎంతో మంది ఉద్యమకారులు అమరులయ్యారు వారికి ఈ సందర్భంగా జోహార్లు తెలియజేస్తున్నాను, ముఖ్యంగా మనం సాధించుకున్న తెలంగాణను ఇంకా అభివృద్ధి దశలోకి తీసుకురావాలంటే ప్రతి ఒక్కరికి బాధ్యత ఉందని తెలియజేస్తు ముఖ్యంగా అంతర్గాం తాసిల్దార్ సిబ్బంది, అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు ఉద్యోగులు, ప్రజలు ప్రజాప్రతినిధులు, మండల్ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ సహకరించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆఫీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# అమరవీరులకు ఘనంగా నివాళులు

అమరవీరుల త్యాగం తెలంగాణ వచ్చింది...

కామారెడ్డి పట్టణ కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు అర్పించి వారు అర్పించిన ప్రాణ త్యాగాలను స్మరించుకొని వారికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచిన పున్న రాజేశ్వర్ ముదిరాజ్ కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పంపరి శ్రీనివాస్, కన్నయ్య. మెడికల్ రాజు. మెహర్. పురుషోత్తం మరియు తదితరులు పాల్గొన్నారు



## శనంగిపల్లి శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం మరో వేములవాడ కానుంది: పిట్ల కృష్ణ మహారాజ్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామ శివారు ప్రాంతంలో సుమారు వందల సంవత్సరాల ఘన చరిత్ర ఉన్న శానంగి శ్రీ రాజరాజేశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈరోజుతో ముగియడం జరిగింది. చివరి రోజు కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో భాగ్నంగా యజ్ఞం, ధ్వజస్తంభన ప్రతిష్టాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ్నంగా గ్నురువు పిట్ల కృష్ణ మహారాజ్ మాట్లాడుతూ 900ల సంవత్సరాల గణ చరిత్ర కలిగిన శానంగి శ్రీ రాజరాజేశ్వర ఆలయం మరో వేములవాడగా ప్రసిద్ధి చెందుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాత సంఘం ప్రమీల యాదవ్ , విశ్వనాథం యాదవ్ మాట్లాడుతూ ఆలయం నిర్మించే మహోన్నత కార్యం మా చేత జరిగినందుకు స్వామివారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలియజేయడం జరిగింది. తర్వాత సీనియర్ నాయకులు వెళ్ళుట్ల పటేల్ సాయిలు మాట్లాడుతూ ఎక్కడికి చాలామంది బాధలతో ఉన్న వ్యక్తులు, వ్యాపారస్తులు చాలామంది ఆపదలో ఉన్నవారు ఇక్కడికి రావడం జరిగిందని వచ్చిన తర్వాత వాళ్ళ ముక్కులు తీరాయని ఎవరు ఏమొక్కుతో వచ్చిన మొక్కు నెరవేరుతుందని సర్పంచ్ ,మాజీ సర్పంచ్ కూడా తెలియజేయడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

### జాతీయ జెండా ఆవిష్కరణ



రాజంపేట జూన్ 2 (నీలగిరి వార్త)
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ఎమ్మార్వో జానకి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తల్లి కి నివాళులు అర్పించారు.మండల కేంద్రంలోని వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘురాం, మండల వ్యవసాయ అధికారి శృతి, ఎస్సై పుష్పరాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దివ్య, రాజంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం పంచాయతి కార్యదర్శి అశోక్ కుమార్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ నల్లవెల్లి అశోక్, హాజరయ్యారు.అలాగే, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బెసచంద్ర, భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గుర్రాల రాము, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు చింతల స్వామి జాతీయ జెండాను ఎగరవేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిఆలయ ఈవో కార్యాలయంపై ఈవో వినోద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎస్పీఎఫ్ ఏ.ఎస్ఐ మహేందర్ మరియు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో ఆలయ అధికారులు ఏఈఓ సూపర్డెంట్లు ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బిజెపి పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగినాయి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కల నెరవేరిన రోజు తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాలాపన గావించి సంబరాలు జరుపుకోవడం జరిగింది ఇచ్చట బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ వేములవాడ పట్టణ శాఖ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామ శివారు ప్రాంతంలో సుమారు వందల సంవత్సరాల ఘన చరిత్ర ఉన్న శ్రీ రాజరాజేశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్ర మం ఈరోజుతో ముగియడం జరిగింది. చివరి రోజు కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో భాగంగా యజ్ఞం, ధ్వజస్తంభన ప్రతిష్టాపన చేయడం జరిగింది. గత మూడు రోజులుగా భక్తులు రాష్ట్ర వ్యాప్తంగా రావడం భక్తులు మరో వేములవాడగా మారుతుందని తెలియజేయడం జరిగింది.

## దేవాదాయ ధర్మదాయ కమీషనర్ వెంకట రావు ను కలిసిన ఆలయ ఉద్యోగుల యూనియన్ సభ్యులు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి మరియు గోశాల కు సంబంధించిన పలు అంశాల విషయం లో వేములవాడ కు విచ్చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఎస్. వెంకటరావు ని రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి పి. వంశీ మోహన్ ఆధ్వర్యం లో ఉద్యోగుల యూనియన్ సభ్యులు శాలువా తో సత్కరించి యూనియన్ తరపున ప్రస్తుతం ఆలయంలో ఉన్న స్థితి గతులు పని భారం దృష్ట్యా తీసుకోవాల్సిన పలు అంశాల పై సమగ్ర నివేదిక తయారు చేసి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి.**

**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు.**

వర్ధన్నపేట నీలగిరి వార్త.
వర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట మండల, టౌన్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పంపిణీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మంజూరి పత్రాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.
నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు.
గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ.. నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నామని.గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు ఎంతగానో ఇండ్ల కోసం ఎదురు చూశారని. కానీ ప్రజాప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఇండ్ల పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇండ్ల మంజూరు పత్రాలను అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియచేశారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరుగుటకు ఇందిరమ్మ యాప్ ను ఏర్పాటు చేశామని, యాప్ ద్వారా ఫోటోలను అప్లోడ్ చేసినట్లయితేనే ఇందిరమ్మ లబ్ధిదారుల పురోగతిని బట్టి డబ్బులు వారి ఖాతాలో జమచేస్తాన్నారు. లబ్ధిదారులు నిర్మాణం చేపట్టడంలో సందేహాలు ఉన్నట్లయితే హౌసింగ్ పీడీ లేదా జెడ్పి సీఈఓ లను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు.
వరంగల్ జిల్లాలో మొదటి విడతలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వివిధ దశలో ఉన్నాయని, త్వరలో గృహ ప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. సోమవారం మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే మొదటి దశలో మంజూరైన వెంకట్రావుపల్లి లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ ప్రణాళిక పై కొంత అవగాహన కలుగుతుందని అన్నారు. సోమవారం పట్టాలు పొందిన లబ్ధిదారులు అందరూ సొంతింటి కల నెరవేర్చుకొనడంలో సిద్ధంగా ఉండాలన్నారు. ఇల్లు కట్టుకోవాలనే కల ప్రతి ఒక్కరికీ ఉంటుందని. అది కలగానే మిగిలిపోకుండా ఇందిరమ్మ పథకం ద్వారా అది సాధ్యం అవుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రతి సోమవారం గృహ నిర్మాణ శాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ తీసుకోవడం జరుగుతుందని, ఈ పథకాన్ని అటు రాజకీయ నాయకులు ఇటు అధికార యంత్రాంగం నిబద్ధతతో పనిచేసే వారం వారం పురోగతిని ప్రభుత్వానికి తెలియజేస్తూ లబ్ధిదారులకు వెలువెంటనే డబ్బులు వారి ఖాతాలో జమ అవుటకు కృషి చేస్తున్నామన్నారు.ఈ వేదికపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రానున్న వాన కాలానికి రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, డిసివో నీరజ, హౌసింగ్ పీడీ గణపతి, ఎమ్మార్వో విజయ సాగర్, ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ,ప్రజలుపాల్గొన్నారు

## రామగుండం అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**నాలుగున్నర కోట్ల ప్రజల కల నెరవేరిన రోజు జూన్ 2**

**బిఆర్ఎస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ : నిలగిరి వార్త : జూన్ 02 :
బీఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు, రామగుండం అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 60 ఏండ్ల కల సాకారం అయిన రోజు నాలుగున్నర కోట్ల ప్రజల నిరీక్షణ ఫలించిన రోజు పరాయి పాలన నుంచి స్వపరిపాలన వైపు అడుగిడిన రోజు కేసీఆర్ సచ్చుడు తెలంగాణ వచ్చుడో అని నినాదంతో 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం మళ్లీ అడుగుపెడితే తెలంగాణ గడ్డపైనే అడుగు పెడతా అని ఆ శపథాన్ని కేసీఆర్ సాధించిన రోజు స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజు ప్రత్యేక జూన్ 02 తెలంగాణ రాష్ట్రం అవతరించిన రోజు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్,డాక్టర్ ముస్తఫా,మద్దికుంట శంకర్,శివరాత్రి గంగాధర్,బదావత్ సారయ్య నాయక్ ,మాడిశెట్టి రవి,దారంగుల కుమార్,మద్ది అన్వేష్,ఆసాది వేణుగోపాల్,ఎండి అథారుద్దీన్,కత్తెరమళ్ళ నర్సింగ్,డాక్టర్ లక్ష్మీరాజం,షేక్ ఇంతియాజ్,ఎం డి రఫీఒద్దీన్, మాచర్ల నరేష్,ఎండి నయీమ్, ఇందారం మల్లేష్, లక్ష్మణ్,కాగితాల సాయికృష్ణ,పుల్లకోల్ల ప్రశాంత్,మేడి రవి,గసికంటి మల్లేష్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులు

### నేటి నుండి జూన్ 6 వరకు నిర్వహణ

రాజంపేట జూన్ 2 (నీలగిరి వార్త)
రాజంపేట మండల కేంద్రంతో పాటు రాజంపేట, ఆర్గొండ, గుండారం, పొందుర్తి, కొండాపూర్, తలమడ్ల, పెద్దయిపల్లి, సిద్దాపూర్ రెవెన్యూ గ్రామాల్లో జూన్ 3 నుండి 6, 2025 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడనున్నట్లు రాజంపేట తహసీల్దార్ జానకి సోమవారం తెలిపారు.ఈ సదస్సులు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా జరుగుతాయని, భూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు సమర్ధవంతంగా ఉపయోగపడతాయని అధికారులు భావిస్తున్నారు. ప్రజలు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి పాత పాస్ బుక్, ఆధార్ కార్డు, రిజిస్టర్ డాక్యుమెంట్ వంటి అవసరమైన డాక్యుమెంట్లతో దరఖాస్తులు సమర్పించవచ్చని తహసీల్దార్ పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఆమె సూచించారు. మరిన్ని వివరాల కోసం రాజంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.





## కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో ఐఐటి ర్యాంకర్ మునీబ్ కు సన్మానం..

నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి :
కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సయ్యద్ ఇస్మాయిల్ సంజీద తబస్సుమ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల కుమారుడు సయ్యద్ మునీబ్ జాతీయ స్థాయిలో ఐఐటి లో 2664 ర్యాంక్ సాధించిన సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కర్షక్ బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ కె రషీద్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మునీబ్ జాతీయ స్థాయిలో 2664 ర్యాంక్ సాధించడం జిల్లాకే గర్వకారణం అని అన్నారు.కష్టపడి చదివితే ఎంతటి ఉన్నత లక్ష్యాన్ని అయినా సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు పర్శ వెంకటరవణ,విజయరామరాజు,కిషన్ లు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ కు సన్మానం

**పటేల్ రమేష్ రెడ్డికి శాన్వాతో సన్మానం చేసిన జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు...**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కు ప్రభుత్వం తరపున ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర టూరిజం అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి కండువా కప్పి స్వాగతం తెలియజేసినరు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పండ్ల రాజు, ఐరేని సందీప్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడుగల శ్రీనివాస్, పెన్సిల్ శ్రీకాంత్, కల్లెం సత్యం కిరణ్, తదితరులుపాల్గొన్నారు

## పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసిన ఎల్లారెడ్డి పోలీసులు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



సోమవారం ఉదయం 6 గంటలకు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ సమీపంలోని శివానగర్ గ్రామ శివారులో ఎరుకల సాయిలు చాపల దుకాణం పక్కన నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఎల్లారెడ్డి ఎస్సై గారు తమ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి 5,400/- రూపాయలు, 3 టీవీఎస్ ఎక్సెల్ బండ్లు మరియు 4 ఫోన్లను స్వాధీన పరచుకొని వారిని అరెస్టు చేసినట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపినారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత:

**ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ కుమార్**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
రాత్రి 10.00 గంటల తర్వాత ఎల్లారెడ్డి ఎస్ఐ బి మహేష్ తన సిబ్బందితో కలిసి రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా తెల్లవారుజామున సమయం 3.00 గంటలకు మల్లయ్య పల్లి గ్రామ శివారులో ఒక టాటా ఏస్ వాహనం అనుమానాస్పదంగా కనిపించింది. అట్టి టాటా ఏస్ వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహించగా అందులో 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం తీసుకెళ్తున్నట్లుగా బయటపడింది. అట్టి వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపినారు.

## సీనియర్ పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు :పాత్రికేయులు.

నీలగిరి వార్త ఎల్లారెడ్డి
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో వై ల్ ర్ 9 యజమాన్యం రామప్ప వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా వైఎల్ఆర్ 9 సంస్థ మరో సభ్యులు కుశల కంటి మహేష్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ మొత్తం మాల ప్రశాంత్ గౌడ్, సీనియర్ పాత్రికేయులు సోమయాజుల రాజు, సీనియర్ పాత్రికేయులు ఉక్కాలకరు రాజేంద్రనాథ్, శివ కుమార్ గుప్తా, కౌన్సిలర్ గాజేతిరుపతి, పృథ్వీరాజ్, రాచర్ల సంతోష్ కుమార్, మాజీ ఎంపిటిసి సంతోష్ కుమార్,పలువురు పాత్రికేయులు యువ నాయకులు పాల్గొనడం జరిగింది. పాల్గొన్న వారికి పేరుపేరునా రామప్ప, మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.

## నిజంసాగర్ బ్యాక్ వాటర్ లో మునిగి గల్లంతయిన విద్యార్థులు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలానికి చెందిన ముగ్గురు యువకులు నిజంసాగర్ బ్యాక్ వాటర్ లో నీటి మునిగి గల్లంతయ్యారు. ఒకరు మధుకర్ గౌడ్, హర్ష, నవీన్ గా గుర్తించడం జరిగింది.